నేటి కందం- నేటికి అందం

న్యాయము నధ్యనమ్మును
జేయుటకై నిశ్చయించి సేవల నిడుటన్
ధేయ్యమ్మని గాంధీజీ
శ్రేయోమయ గుణముతోడ జేరెను లండన్

(4-9-1888 లా చదవడానికి
గాంధీ లండన్ వెళ్ళిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

ఏరులు దారులన్ని
ఏకమై పారుతుండే
జనం బ్రతుకు కన్నీరై
జలజల కారుతుండే
విశ్వమంతా ప్రకృతి
విపత్తులు అనివార్యమే
ప్రభుత్వాలు విజన్ తోని
పనిచేస్తే నివార్యమే

-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ బుధవారం 4-9-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:31 సంచిక:27 పేజీలు:6 వెల: రూ.1/-

వరద బాధితులను ఆదుకుంటాం-సీఎం రేవంత్ రెడ్డి

మహబూబాబాద్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు సోమవారం రోడ్డు మార్గంలో ఖమ్మం వెళ్లారు. మంగళవారం ఉదయం మహబూబాబాద్ జిల్లాలో వరద నీటిలో కొట్టుకుపోయిన యువ శాస్త్రవేత్త కుటుంబాన్ని పరామర్శించారు. ఆ తర్వాత ముంపు ప్రాంతాల్లో పర్యటించి మాట్లాడుతూ ప్రభుత్వం అప్రమత్తం వల్లే పెద్ద నష్టం తప్పిందని అన్నారు. కృష్ణ, ఖమ్మం జిల్లాలు పక్కపక్కనే కవల పిల్లలాగే ఉంటాయని వివరించారు.కృష్ణా జిల్లాలో కంటే ఖమ్మం జిల్లాలోనే రికార్డు స్థాయిలో 42 సెమీ. వర్షపాతం నమోదయం దన్నారు. అందుకే విపరీత నష్టం వాటిల్లిందన్నారు. విపత్తుకు కారణమైన మున్నేరు రిటైనింగ్ వాల్ పై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. త్వరలో ఇంజినీర్లతో చర్చిస్తామన్నారు.భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) ప్రభుత్వ హయాంలోనే మిషన్ కాకతీయ పథకంలో భారీగా దోపిడీ జరిగిందన్నారు. అందుకే ఈ స్థాయిలో చెరువులు తెగాయని ఆరోపించారు. వర్షం, వరద కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ప్రకటించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ. 5430 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచనా.తెలంగాణ రాష్ట్రానికి సాయం చేయాలని రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతిపక్షాలపై ఆయన మండిపడ్డారు. కెసిఆర్ కుటుంబం వద్ద లక్ష కోట్ల రూపాయలున్నాయని, ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2000 కోట్లు ఇవ్వొచ్చు కదా అన్నారు. అమెరికాలో కెటిఆర్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. హరీశ్ రావు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు భజన చేస్తున్నాడని విమర్శించారు. త్వరలో అందరి లెక్కలు తీస్తానని, ఖమ్మంలో పువ్వాడ అజయ్ ఆక్రమణల గుట్టు తేలుస్తానని, హరీశ్ రావు వస్తే నిజ నిర్ధారణ కమిటీ వేస్తానని సవాల్ విసిరారు. ఈటెల రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం మాని కేంద్ర నుంచి నిధులను తెప్పించి, చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

న్యాయవ్యవస్థపై... అనుమానాలు మంచిది కాదు

- సుప్రీం కోర్ట్ ఆగ్రహం

న్యూ డిల్లీ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కవిత బెయిల్ మీద చేసిన వ్యాఖ్యలపైన అత్యున్నత ధర్మాసనం మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసింది. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసుపై జగదీశ్వర్ రెడ్డి పిటీషన్ పై విచారణ ఈ క్రమంలో 2015 నాటి ఓటుకు నోటు కేసు విచారణలో భాగంగా ఈ వ్యాఖ్యలు ఇంతకుముందే చేసిన సుప్రీం ఇప్పుడు మళ్ళీ నోటీసులు ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణకు సీఎం గా రేవంత్ రెడ్డి ఉన్నారని, ఈ కేసును మధ్యప్రదేశ్ కు బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తరఫున పిటిషన్ దాఖలు చేయగా దీనిపై అత్యున్నత ధర్మసనం న్యాయవ్యవస్థపై ఇటువంటి అనుమానాలు మంచిదీ కాదు అని తేల్చింది. మళ్ళీ నేడు కేసు విచారణ ఏదో జరిగిపోతుందని ఊహాజనిత వ్యాఖ్యలు చేయడం న్యాయవ్యవస్థ పట్ల గౌరవం అనిపించ కపోదని ధర్మాసనం ఘాటుగా స్పందించింది. కావాలంటే సీఎం రేవంత్ కేస్ కోసం స్పెషల్ గా ఇండిపెండెంట్ ప్రాసిక్యూటర్ని కూడా నియమించేందుకు సిద్ధమని వెల్లడించింది. దీనిపైన ఇరు వర్గాలక మధ్య 30 వతారీఖున ఏకాభిప్రాయం రాకపోవడంతో జస్టిస్ గవాయి తో కూడిన ధర్మాసనం కేసును ఈరోజుకు వాయిదా వేసింది. రేవంత్ రెడ్డికి సుప్రీం నోటీసులు అయితే నేడు సుప్రీంకోర్టులో మరోమారు ఓటుకు నోటు అంశంతో పాటు సీఎం రేవంత్ సుప్రీంకోర్టుపై చేసిన వ్యాఖ్యలు చర్చకు వచ్చాయి.. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టుల పైన పూర్తి వివరణ ఇవ్వాలని కూడా సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వివరణకు రెండు వారాల గడువు ఆ నోటీసులలో సోషల్ మీడియా పోస్టులపై వివరణ ఇవ్వాలని పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటీషన్ పైన సుప్రీంకోర్టు పై విధంగా స్పందించింది. కవిత బెయిల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన సోషల్ మీడియా పోస్టులను సీరియస్ గా తీసుకున్న సుప్రీం ధర్మాసనం వివరణ ఇవ్వాలని రేవంత్ రెడ్డిని ఆదేశించింది. ఆయనకు రెండు వారాల గడువు ఇచ్చింది.

బ్రూనైలో ప్రధాని..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు (మంగళవారం) బ్రూనై చేరుకునున్నారు. బ్రూనైతో 40 ఏళ్ల దౌత్య సంబంధాల సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మోదీ రెండు రోజుల పర్యటన కొనసాగనుంది. అయితే, ఆగ్నేయాసియా దేశానికి భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

కాగా, బ్రూనై చేరుకున్న ప్రధాని మోదీకి గార్డ్ ఆఫ్ హానర్ తో ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. దీనికి సంబంధించిన వీడియోను మోదీ ట్విట్టర్‌లో షేర్ చేశారు.

హిమాయత్ సాగర్ జలాశయాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : భారీ వర్షాలుకురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలసి హిమాయత్ సాగర్ జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గట్టిగా ఒక్క వర్షం పడితే జలాశయం నిండుతుందన్నారు.

ఈ నేపథ్యంలో జలాశయం కింద ఉన్న ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లకు మంత్రి సూచించారు.ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం అందుబాటులో ఉంది. భారీ వర్షాల వల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది.

ప్రాథమిక అంచనా మేరకు 5 వేల కోట్ల రూపాయల పైన నష్టం జరిగిందనిఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప బయటకు రావద్దని మంత్రి ప్రజలను కోరారు. ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. ప్రజలు ధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు.

ఆకేరు వాగుపై వంతెన నిర్మిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 3 :భారీ వర్షాలతో ఆకేరు వాగు పొంగి ఇక్కడే యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ మరణించడం బాధాకరమని సీఎం రేవంత్ రెడ్డిఅన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా వరదలో కొట్టుకుపోయిన అశ్విని కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. అశ్విని కుటుంబానికి ఇల్లు లేదు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

ఆకేరు వాగు పొంగిన ప్రతిసారి సీతారాం తండాతో పాటు పక్కన ఉన్న మరో రెండు తండాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ఈ మూడు తండాలు కలిపి ఒకే గ్రామంగా మార్చి అందరికి ఒకే చోట ఇందిరమ్మ ఇళ్లు మంజూ రు చేయాలని హౌసింగ్ డిపార్టుమెంట్‌ను ఆదేశించారు. ఆకేరు వాగు పొంగి ఇళ్లలోని పట్టాదారు పాస్ పుస్తకా లు, ఆధార్ కార్డులు, సర్టిఫికెట్స్ తడిచిపోయినందున ఒకే ఎఫ్ఐఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణపై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెన నిర్మిస్తామని సీఎం పేర్కొన్నారు.

జూనియర్ వైద్యురాలపై అత్యాచార చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి

-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్

హైదరాబాద్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కోల్కత్తాలోని ఆర్జీ కార్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డాక్టర్ పై జరిగిన క్రూరమైన అత్యాచారం కు వ్యతిరేకంగా సికింద్రాబాద్ జిల్లా వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం ఎంతో బాధాకరం అలాగే ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు రౌడీలు పెరిగిపోయి ప్రభుత్వ అండతో మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు...డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితులని వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు...పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు...అలాగే నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయకపోతే ఏబీవీపీఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలనలను చేస్తామని హెచ్చరించారు...ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ దీపిక గారు మాట్లాడుతూ ఈ అనర్థానికి కారణమైన దోషులను వెంటనే శిక్షించాలని, ప్రతి ఒక్క మహిళా నారిశక్తిని ప్రదర్శిస్తూ ఇలాంటి సంఘటనల వల్ల కుంగిపోకుండా మహిళా శక్తిని ప్రదర్శించాలని తెలిపారు.

ఇది నిర్లక్ష్యం కాదు.. ప్రకృతి విపత్తు

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలు వచ్చాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాదని.. ఇది ప్రకృతి విపత్తని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం జంట జలాశయాలను పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల్లో మృతి చెందిన వారికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఇప్పటివరకు క్షేత్రస్థాయిలోకి వెళ్లిందే లేదని, కానీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్రం లేఖ రాశారు? సాయం చేయమని చెప్పండి

భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన తెలంగాణకు సాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారని, నిధుల కోసం కలిసి పోరాడుదామని అన్నారు. జంట జలాశయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

జీఎన్ఆర్ కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం.. శ్రీధర్ బాబు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 3 :జీఎన్ఆర్ కాలనీ ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జలమయమైన జీఎన్ఆర్ కాలనీలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు. బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డిలు పర్యటించి పరిశీలించిన అనంతరం బాధితులతో కలిసి మాట్లాడి వారి కష్టనుఖాలను తెలుసుకున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముంపునకు గురైన జీఎన్ఆర్ కాలనీలో ఫోటో ప్రదర్శనకు మంగళవారం రాష్ట్ర మంత్రి హోదాలో పర్యటించారు. మంత్రికి కాలనీలో నెలకొన్న సమస్యలను బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వివరించారు. కాలనీవాసులు తాము పడుతున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తమకు వర్షం కురిసిందంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ నిద్ర లేని రాత్రులు గడపవలసి వస్తుందని బాధిత కుటుంబాలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే వరద కాలువను వెడల్పు చేయాలని, దాంతోపాటు చెక్ డ్యామ్ పొడవును రెండు ఫీట్ల మేరకు తగ్గిస్తే ఈ వరద ఉధృతి తగ్గుతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆధ్వర్యంలో రెండు మూడు నెలల్లో ఈ ప్రాంతంలో ఇరిగేషన్ ఇంజనీర్లను పర్యటించే విధంగా చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం కోసం మార్గం చూపుతామని మంత్రి ఈ సందర్భంగా బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు ప్రవీణ్ కుమార్ హైజిల్ అహ్మద్, ఎస్పీ జానకి షర్మిల, మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్ లో భారీ ఎన్‌కౌంటర్ తొమ్మిది మంది మావోయిస్టులు హతం

రాయ్‌పూర్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడలో మంగళవారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు- మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో తొమ్మిది మంది మావోయిస్టులు హతమయ్యారు. మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం రావడంతో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అలజడి వినగానే మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు కాల్పులు జరిపిన ఎదురుకాల్పుల్లో తొమ్మిది మంది మావోలు మృతి చెందారు. మృతులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి తప్పించుకున్న మావోల కోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే ప్రతిష్టించాలి

-ఆదిలీల ఫౌండేషన్ నేషనల్ జనరల్ సెక్రెటరీ శ్రీవాణి చందల్

హైదరాబాద్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల ప్రతి ఒక్కరూ ప్రతిష్టించి పూజించాలని ఆదిలీల ఫౌండేషన్ నేషనల్ జనరల్ సెక్రెటరీ శ్రీవాణి చందల్ పిలుపునిచ్చారు.

రసాయనలతో తయారుచేసిన విగ్రహాలకు బదులుగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగిస్తే పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగదని అన్నారు.ఈ నెల 5 న ఆదిలీల ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఘటకేసర్ ఎన్ఎఫ్సీ నగర్ బీటు నందు మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

అదీ విదంగా హైదరాబాద్ నగరం లో పలు ప్రాంతాల్లో తమ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 5 న జరిగే గణపతుల పంపిణీ కి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి పాల్గొంతున్నట్లు తెలిపారు.

తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం, బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. ఇక బుధవారం కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశం ఉందని తెలిపింది .మధ్య విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడి పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంది. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 31 కిమీ. ఎత్తు వరకు ఆవరించి ఉందని వాతా వరణ కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర, యానం పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 మొదల ఎకుని 5.8 కిమీ. మేరకు ఉపరితల ఆవరం కొనసాగుతోందిందనిఐఎండి పేర్కొంది.

'అపరాజిత' బిల్లుకు బెంగాల్ అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం

కోల్ కతా సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తీవ్ర విమర్శల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లు 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు'ను మంగళవారం ప్రవేశపెట్టింది. దానిపై చర్చ అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ ఈ బిల్లు చారిత్రాత్మకం అన్నారు. గవర్నర్ ఈ బిల్లుపై సంతకం చేయాలని విపక్షం అడగాలన్నారు. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత తమదన్నారు. బిల్లు ఆమోదం పొందితే అపరాజిత టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామని, బాధితులకు సత్వర న్యాయం అందిస్తామని అన్నారు. ఉన్నావ్, హత్రాస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడ్డం లేదని, కానీ బెంగాల్ ఘటనపై మాట్లాడుతున్నారని విమర్శి ంచారు. అపరాజిత బిల్లుపై బిజెపి చేసిన సూచనలకు ఆమోదం లభించలేదు. దానిపై బిజెపి నిరసన వ్యక్తం చేయడంతో అసెంబ్లీలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. కోల్ కతా లోని ఆర్ జి కర్ వైద్య కళాశాలలో ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన నేపథ్యంలో ఈ బిల్లు తెచ్చారు. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ను అరెస్టు చేశారు. ఇదివరకే పోలీస్ పౌర వాలంటీర్ సంజయ్ రాయన్ ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

సౌందర్య సాధనాలు వాడుతున్నారా, జర జాగ్రత్త !

మనం నిత్యం వాడుకునే సౌందర్య సాధనాలు లేదా కాస్మొటిక్స్‌తో మహిళలకు ప్రత్యేక అవ్యాజమైన అవిభాజ్య ప్రేమలు పెనవేసుకుంటున్నాయి. అందంగా కనిపించాలనే మిషతో మనం అనేక రకాలైన కాస్మొటిక్స్‌ను విచక్షణారహితంగా, అవగాహన లేమితో అధిక మోతాదులో వాడడం మనకు అనాదిగా అలవాటు అయ్యింది. ఏ శుభకార్యానికి హాజరు కావాలనుకున్న గంటల పాటు మేకప్ చేసుకోవడం, మార్కెట్‌లో ముంచెత్తుతున్న అనేక రకాల కాస్మొటిక్స్‌ను ముఖమంతో పూసుకోవడం డిజిటల్ యుగపు మహిళకు దురలవాటుగా మారింది. ప్రపంచవ్యాప్తంగా పుట్టుకొస్తున్న కాస్మొటిక్స్ తయారు చేసే కంపెనీలు ప్రసార మాధ్యమాల్లో గుప్పిస్తున్న వ్యాపార ప్రకటనల బుట్టలో పడిపోయి ఒకే రోజులో అందంగా మారుతామనే దురాశతో వేల రూపాయలు వెచ్చించి వివిధ రకాల కాస్మొటిక్స్‌ను ఖరీదు చేసుకొని చర్మానికి పూసుకుంటూ లేదా బ్యూటీ పార్లర్ వెళ్లి మన ముఖాన్ని/శరీరాన్ని వారి చేతుల్లో పెట్టి మన ఆరోగ్యాన్ని, అందాన్ని శాశ్వతంగా పాడుచేసుకుంటున్నామని నిపుణులు హెచ్చరించడం విని కూడా పెడ చెవిన పెట్టడం నవ్య వనితలకు అలవాటు అయ్యింది. ఇలాగే కొన్ని ఏండ్ల పాటు కాస్మొటిక్స్‌ను విచక్షణారహితంగా వాడడం వల్ల సహజ చర్మ ఆయిలీ ధర్మాలు, అత్యవసర విటమిన్లు, ఖనిజ లవణాలను కోల్పోయి తీవ్ర అనారోగ్యాలు, చర్మ వ్యాధులు, ప్రమాదకర రోగాలు కలుగుతాయని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

సౌందర్య సాధనాలు చూపే దుష్ప్రభావాలు:

1. చర్మ వ్యాధులు:

కాస్మొటిక్స్‌ను ముఖానికి రాసుకున్నపుడు సూక్ష్మ చర్మ రంధ్రాలు శాశ్వతంగా మూసుకుపోయి మొటిమలు, గడ్డలు, నల్లని రంధ్రాలు, చికాకు లేదా ఇర్రిటేషన్, చర్మ ముడతలు పలు రకాలైన ప్రమాదకర దుష్ప్రభావం కలుగుతాయి. మన చర్మ ధర్మానికి విరుద్ధమైన కాస్మొటిక్స్ వాడినపుడు మన చర్మం అతిగా పొడి పారడం లేదా ఆయిలీ రూపంలోకి మారడం కూడా గమనించారు. సౌందర్య సాధనాల్లో వాడే ఫార్మాల్డిహైడ్/ పారాబెన్స్ లాంటి రసాయనాలతో చర్మ క్యాన్సర్ ప్రమాదం కూడా పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు.

2. నేత్రాలపై దుష్ప్రభావాలు:

మనం వాడే కాస్మొటిక్స్ ప్రభావంతో కంటి చికాకు లేదా దురద, మంట కలుగుతాయని గమనించాలి. మార్కెట్‌లో లభించే పలు కాటుకలు కూడా నేత్రాలపై ప్రమాదక ప్రభావాలను చూపుతున్నాయి. దీర్ఘకాలం పాటు ఈ దురలవాటును కొనసాగిస్తే కళ్ల చుట్టు నల్లని సర్కిల్స్ కూడా ఏర్పడి శాశ్వతంగా అందవిహీనంగా మారే అవకాశం కూడా ఉండవచ్చని తెలుసుకోవాలి.

3. ఎలర్జిక్ దుష్ప్రభావాలు:

కొన్ని రకాలైన కాస్మొటిక్స్ వాడడం వల్ల ఎలర్జీ చర్యలు జరుగుతాయి. ఈ ప్రతికూల చర్యలతో ఎలర్జిక్ డెర్మటైటిస్, ఫోటో డెర్మటైటిస్, కాంటాక్ట్ యుర్టికారియా లాంటి దుష్ప్రభావాలను చూపిస్తున్నాయి. కాస్మొటిక్స్‌లో ఎక్కువ కాలం నిలువ ఉంచడానికి వీలుగా వాడే ప్రిజర్వేట్యూవ్స్‌తో పాటు సువాసన వెదజల్లడానికి వాడే ఫ్రాగ్రెన్స్ రసాయనాల మోతాదు మించితే తీవ్ర చర్మ వ్యాధులు, చర్మ రంగులు మారడం, ఎర్రబారడం కూడా కలుగుతాయి.

4. లెడ్ పాయిజనింగ్:

కొన్ని రకాలైన లిప్‌స్టిక్స్ (పెదవులకు పూసుకునే సాధనాలు) వాడడం వల్ల పెదవుల చర్మం రంధ్రాలు మూసివేయబడడంతో పాటు దాని తయారీలో వాడే విష ప్రభావం కలిగిన సీసం లేదా లెడ్ వల్ల శరీరంలోకి ప్రవేశించి బ్రేయిన్ డ్యామేజ్, ప్రవర్తనలో ప్రతికూల మార్పులు, కండరాల సమన్వయ లోపం, వినికిడి లోపం, కంటి జబ్బులు, అధిక రక్త పోటు లేదా బిపీ కూడా కలుగుతాయని తెలుసుకొని మసలు కోవాలి.

4. ఇతర రకాల దుష్ప్రభావాలు:

సౌందర్య సాధనాలను పరిమితులకు మించి లేదా వ్యాపార ప్రకటనలు చూసి మోజులో పడి వాడితే చర్మ దురదలు, రంగు మారడం, ముఖ చర్మం సున్నితత్వాన్ని కోల్పోవడం, త్వరగా ముసలితనపు ముఖం రావడం లేదా ఏజింగ్, అనాఫిలాక్టిక్ షాక్ లాంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయి. కొన్ని రకాల కాస్మొటిక్స్ వాసనలు పీల్చితే శ్వాసకోశ కణజాలం డ్యామేజ్ కావడంతో పాటు లంగ్ క్యాన్సర్ కూడా కలిగే అవకాశం ఉంటుంది.

కాస్మొటిక్స్ వాడుకునే సన్మార్గాలు:

మన చర్మానికి తగిన కాస్మొటిక్స్‌ను చర్మ వైద్య నిపుణుల సిఫార్సు మేరకు మాత్రమే వాడాలి. చర్మాన్ని తేమగా ఉంచడానికి వాడే సరైన మాశ్చరైజర్లు మన చర్మ సహజ లక్షణాలను కాపాడుతాయి. సౌందర్య సాధనాలు వాడిన తర్వాత ఇంటికి చేరగానే తప్పనిసరిగా మేకప్‌ను పూర్తిగా తొలగించాలి. ఒకరు వాడే కాస్మొటిక్స్‌ను మరొకరు వాడకూడదు. సూర్య కిరణాల నుంచి చర్మాన్ని రక్షించుకోవడానికి సరైన 'సన్‌స్క్రీన్ లోషన్స్' లేదా తగిన మాశ్చరైజర్స్ వాడడం మంచిది.

ప్రతి రోజు మేకప్ చేసుకుంటూ పలు రకాల కాస్మొటిక్స్ వాడిన వారికి దుష్ప్రభావాలు తప్పనిసరిగా కలుగుతాయని తెలుసుకోవాలి. సౌందర్య సాధనాల మాడడాన్ని తగ్గించుకోవడం, తప్పనిసరి అయినపుడు వైద్యుల సలహాలతో వాడడం ఉత్తమ మార్గం. సహజ అందాన్ని మింగడానికి సిద్ధంగా ఉన్న కాస్మొటిక్స్‌కు దూరంగా, మన శరీర చర్మాన్ని శుభ్రంగా ఉంచుకుంటూ చిరునవ్వుల సహజ సౌందర్య సాధనాన్ని విరివిగా వాడుతూ మన చర్మ ఆరోగ్య కాంతులను, ముఖ సౌందర్యాన్ని మనమే కాపాడుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

సనంద్‌లో మరో సెమి కండక్టర్ పరిశ్రమకు మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :సెమి కండక్టర్ పరిశ్రమల్ని ప్రోత్సహించే ధ్యేయంతో, గుజరాత్ లోని సనంద్ లో ఒక సెమి కండక్టర్ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. గుజరాత్ లోని సనంద్ లో ఈ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి కెయిన్స్ సెమికన్ అనే ప్రైవేటు కంపెనీ ముందుకు వచ్చింది. ప్రతిపాదిత యూనిట్‌ను రూ.3,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. ఈ యూనిట్ లో రోజుకు 60 లక్షల చిప్‌లు ఉత్పత్తి కానున్నాయి.

ఈ యూనిట్ లో ఉత్పత్తి చేసే చిప్‌లను పారిశ్రమిక, ఆటోమొబైల్, విద్యుత్తు వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికమ్, మొబైల్ ఫోన్లు వంటి రంగాల్లో ఉపయోగిస్తారు. భారతదేశంలో ప్రోగ్రామ్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ సెమికండక్టర్స్ అండ్ డిస్‌ప్లే మాన్యుఫాక్చరింగ్ వ్యవస్థను మొత్తం రూ.76,000 కోట్ల వ్యయంతో కల్పించనున్నట్లు 2021 డిసెంబరు 21న ప్రకటించారు.

గుజరాత్ లోని సనంద్ లో ఒక సెమికండక్టర్ పరిశ్రమను స్థాపించాలన్న మొదటి ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం 2023 జూన్ లోనే తన ఆమోదాన్ని తెలిపింది. మరో మూడు సెమి కండక్టర్ పరిశ్రమలకు ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఆమోద ముద్ర వేశారు. గుజరాత్ లోని ధోలేరాలో టాటా ఎలక్ట్రానిక్స్ ఒక సెమికండక్టర్ ఫాబ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తుండగా, అస్సాంలోని మోరిగావ్ లో మరొక పరిశ్రమ వస్తోంది. గుజరాత్ సనంద్ లోనే సీజీ పవర్ అనే కంపెనీ సెమి కండక్టర్ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది.

మొత్తం నాలుగు సెమి కండక్టర్ పరిశ్రమల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆయా పరిశ్రమల చుట్టూ అనుబంధ రంగాల వ్యవస్థ కూడా ఏర్పాటవుతున్నది. ఈ నాలుగు యూనిట్లు దాదాపు రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడిని తీసుకువస్తాయి. ఇవన్నీ పని ప్రారంభిస్తే, రోజుకు సుమారు 7 కోట్ల చిప్ లు తయారవుతాయి.

వేగవంతమైన, హరిత ఎలక్ట్రానిక్స్ దిశగా ముందడుగు.. ఒకే అణువును ఉపయోగించి ట్రాన్సిస్టర్ అభివృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :ఒకే అణువు ఆధారంగా పని చేసే ట్రాన్సిస్టర్ ను శాస్త్రవేత్తలు రూపొందించారు. యాంత్రిక శక్తి ఆధారంగా దీనిని పని చేయించడం విశేషం. ఈ ప్రత్యేకమైన ట్రాన్సిస్టర్.. క్వాంటం స్థాయిలో సమాచారాన్ని విశ్లేషించడానికీ, అతి సూక్ష్మస్థాయి ఎలక్ట్రానిక్ పరికరాలను రూపొందించడానికీ, సుదూర సమాచారాన్ని (సెన్సింగ్) అందుకోవడానికీ ఉపకరిస్తుంది.

ఎస్.ఎన్.బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ అనే స్వయంప్రతిపత్తి సంస్థ శాస్త్రవేత్తలు సంప్రదాయ విద్యుత్ సంకేతాలకు బదులుగా యాంత్రిక శక్తి ద్వారా నియంత్రించే ఒకే అణువును ఉపయోగించి ప్రత్యేకమైన ఈ ట్రాన్సిస్టర్‌ను అభివృద్ధి చేశారు.

పీజోఎలెక్ట్రిక్ స్టాక్‌ను ఉపయోగించి, పరిశోధకులు మాక్రోస్కోపిక్ మెటల్ తీగను జాగ్రత్తగా విచ్ఛిన్నం చేసి ఫెర్రోసీన్ అణువులో సబ్–నానోమీటర్ స్థాయి ఖాళీని సృష్టించారు. ఈ పద్ధతిని యాంత్రికంగా నియంత్రించదగిన బ్రేక్ జంక్షన్ (మెకానికల్లీ కంట్రోలబుల్ బ్రేక్ జంక్షన్) అంటారు. రెండు సైక్లో పెంటాడైనైల్(సీపీ) వలయాల మధ్య ఐరన్ అణువు బంధితమై ఉంటుంది. (చిత్రం 1, అణువు స్కీమాటిక్ చూడండి). యాంత్రికంగా చేసే మార్పులకు అనుగుణంగా విద్యుత్తు ప్రవాహ ప్రవర్తనలో మార్పులు వస్తాయి. పరమాణు స్థాయిలో ఎలక్ట్రాన్ ప్రవాహాన్ని నియంత్రించడంలో యాంత్రిక గేటింగ్ సామర్థ్యాన్ని ఇది తెలియజేస్తుంది.

డాక్టర్ అతింద్ర నాథ్ పాల్, డాక్టర్ బిశ్వజిత్ పాబి నేతృత్వంలోని బృందం చేసిన ప్రయోగాలు, గణనల ద్వారా వెండి ఎలక్ట్రోడ్ల మధ్య ఉన్న ఫెర్రోసీన్ అణువు ప్రవర్తనలో వచ్చే మార్పులు ట్రాన్సిస్టర్ పని తీరును గణనీయంగా ప్రభావితం చేస్తుందని కనుగొన్నారు. అణువు ఉన్న పరిస్థితిని బట్టి, జంక్షన్ ద్వారా పరికరం ద్వారా విద్యుత్ వాహకతను పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. ఇది ట్రాన్సిస్టర్ రూపకల్పనలో అణువు నిర్మాణానికి ఉన్న ప్రాధాన్యతను ఇది సూచిస్తోంది.

గది ఉష్ణోగ్రత వద్ద ఫెర్రోసీన్‌తో బంగారు ఎలక్ట్రోడ్లను ఉపయోగించి కూడా పరిశోధన చేశారు. ఈ కలయిక ఆశ్చర్యకరంగా తక్కువ ప్రవాహ నిరోధాన్ని కలిగి ఉంది. పరమాణువులో సాధారణంగానిరోధకత సుమారు 12.9 ఎ? ఉంటుంది. దీనికంటే దాదాపు ఐదు రెట్లు తక్కువ ప్రవాహ నిరోధకతను పరమాణు జంక్షన్ (సుమారు 1 ఓ?) నమోదు చేసింది. సూక్ష్మస్థాయి పరికరాలను తయారు చేసుకునే అవకాశాన్ని ఇది కల్పిస్తోంది. అత్యంత తక్కువ శక్తితోనే పని చేయగలిగిన అణు స్థాయి పరికరాలను రూపొందించవచ్చు. క్వాంటం ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్, సెన్సింగ్ అప్లికేషన్స్ వంటి రంగాల్లో పురోగతికి ఈ పరికరాలు మార్గం సుగమం చేస్తాయి.

ఆంధ్రప్రదేశ్ -కర్ణాటక రాష్ట్రాల్లో రహస్య కెమెరాల ఉదంతంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్వచ్ఛంద విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలోగల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినుల వసతి గృహంలోని స్నానపుగదుల్లో రహస్య కెమెరాలు అమర్చిన ఉదంతాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) తీవ్రంగా పరిగణించింది. ఈ కెమెరాలతో 300కుపైగా ఫొటోలు, వీడియోలు తీశారన్న ఆరోపణలపై పత్రికా, ప్రసార మాధ్యమాల్లో వచ్చిన కథనాలను 'ఎన్‌హెచ్‌ఆర్‌సి' స్వచ్ఛందంగా విచారణ ప్రారంభించింది. కళాశాలలోని విద్యార్థినుల బృందం ఒక రహస్య కెమెరాను కనుగొని, నిరసన తెలుపుతూ ఆందోళనకు దిగడంతో ఈ ఉదంతం వెలుగు చూసింది. బాలుర వసతి గృహంలోని కొందరు విద్యార్థులు ఈ వీడియోలను కొనుగోలు చేశారన్న వార్తలు రావడంతో పోలీసులు వారిలో ఒకరిని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. మరోవైపు కర్ణాటక రాజధాని బెంగళూరులోగల ప్రముఖ అల్పాహారశాలలోనూ స్నానపు గదిలో కూడా ఒక రహస్య కెమెరా బయటపడింది.

ఈ రెండు ఉదంతాలపై మాధ్యమాల కథనాలు వాస్తవమే అయితే, అది మానవ హక్కుల ఉల్లంఘన సంబంధిత తీవ్ర ఆందోళనకర అంశమని కమిషన్ వ్యాఖ్యానించింది. సంబంధిత అధికారులు మహిళలకు భద్రత, రక్షణ కల్పించలేదన్న వాస్తవాన్ని ఇలాంటి సంఘటనలు సూచిస్తాయని, ఇదెంతో ఆందోళనకరమని పేర్కొంది.

ఈ నేపథ్యంలో సదరు ఉదంతాలపై పోలీసులు నమోదు చేసిన 'ఎఫ్ఐఆర్' ప్రస్తుత స్థితి సహా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)లకు 'ఎన్‌హెచ్ ఆర్‌సి' నోటీసులు జారీ చేసింది. ఇలాంటి ఉదంతాలు పునరావృతం కాకుండా నిరోధించే దిశగా అధికారులు తీసుకున్న/ప్రతిపాదించిన చర్యలను కూడా అందులో పేర్కొనాలని స్పష్టం చేసింది. ఈ నోటీసులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు రెండు వారాల్లోగా నివేదికలు సమర్పించాల్సి ఉంటుంది.

ప్రకాశం బ్యారేజ్‌కు నో డేంజర్ - కన్నయ్య

విజయవాడ, సెప్టెంబర్ 3 : ప్రకాశం బ్యారేజీకి రికార్డు స్థాయిలో వరద వచ్చింది. దాదాపు 125 ఏళ్ల తర్వాత ఇంత స్థాయిలో వరద నీరు రావడం ఇదే మొదటిసారి. ఈ సమయంలోనే ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహానికి బోటు అడ్డం పడటంతో 69వ గేటు విరిగిపోయింది. దీంతో మిగిలిన గేట్లు కూడా విరిగిపోతాయేమోనన్న ఆందోళన ఇంజినీరింగ్ నిపుణుల్లో వ్యక్తమవుతుంది. దీంతో వెంటనే చంద్రబాబు స్పందించారు.. గేట్లను అమర్చడంలో ఇంజినీరింగ్ నిపుణుడు కన్నయ్యను పిలిపించారు. ఆయన ఇవాళ ప్రకాశం బ్యారేజ్ ను పరిశీలించారు. బ్యారేజీ గేట్ల నిర్వహణ కోసం నిర్మించిన అయిస్ట్ బ్రిడ్జి ఎక్కి పరిశీలించారు. రెండు గేట్లు స్వల్పంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. బ్యారేజీ పటిష్టంగా ఉన్నట్లు నిర్ధారించారు. గేట్లు ఎత్తడం, మూయడం కోసం ఏర్పాటు చేసిన మెకానిజం, మోటార్ యంత్రాల పనితీరును తెలుసుకున్నారు.

బోట్ల తొలగింపునకు కాకినాడ నుంచి నిపుణులు తొలుత గేట్లకు అడ్డంగా ఉన్న బోట్లను తొలగించాలని అధికారులకు కన్నయ్యనాయుడు సూచించారు. వాటిని తొలగించాకే మరమ్మతులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. బ్యారేజీలో వరద 5 లక్షల క్యూసెక్కులకు తగ్గాకే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మరోవైపు దీనికి సంబంధించిన పర్యవేక్షణ బాధ్యతను జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమా చేపట్టారు. బోట్లు తొలగించేందుకు కాకినాడ నుంచి నిపుణులను రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

అనంతరం కన్నయ్య మీడియాతో మాట్లాడుతూ, బోట్లు ఢీకొట్టడం వల్ల ప్రకాశం బ్యారేజీకి నష్టం లేదని ప్రాజెక్టు గేట్ల నిపుణుడు తెలిపారు. గేట్లు, గోడలు అన్నీ పటిష్టంగానే ఉన్నాయని, కేవలం కౌంటర్ వెయిట్ లు దెబ్బతిన్నాయని తెలిపారు. దెబ్బతిన్న వాటిని తొలగించి కొత్త కౌంటర్ వెయిట్ ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. బ్యారేజీ గేట్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బోట్లు తొలగించవచ్చని పేర్కొన్నారు. నీటిమట్టం 8 లక్షల క్యూసెక్కులకు చేరిన తర్వాత పనులు ప్రారంభిస్తామని కన్నయ్య నాయుడు తెలిపారు. కౌంటర్ వెయిట్స్ ని వర్క్ షాపులో తయారు చేసి ఇక్కడకు తెచ్చి అమర్చుతామని చెప్పారు. కొత్త కౌంటర్ వెయిట్స్ ని అమర్చడానికి 15 రోజులు సమయం పడుతుందని తెలిపారు.

పారిస్ 2024 పారాలింపిక్స్‌లో రజతం గెలిచిన మనీష్ నర్వాల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :పారిస్ 2024 పారాలింపిక్స్‌లో రజత పతకం గెలిచిన మనీష్ నర్వాల్ విజయం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు. ఇలాంటి సవాళ్లను ఎదుర్కొనే అనేక మందికి ఇది స్ఫూర్తి. సంకల్పం, సరైన మద్దతు ఉంటే, అడ్డంకులను అధిగమించి గొప్ప విజయాలను సాధించడం సాధ్యమనేందుకు అతని విజయమే నిదర్శనం!

షూటింగ్ ప్రారంభం

మనీష్ నర్వాల్ 2001, అక్టోబరు 17న హర్యానాలోని ఫరీదాబాద్‌లో జన్మించారు. అతని కుడిచేతిలో పుట్టుకతో లోపాన్ని కలిగి ఉన్నా, అతను దానిని తన ఆశయాలకు అడ్డుకానివ్వలేదు. హర్యానాలోని బల్లాబ్‌గఢ్‌లో పెరిగిన మనీష్‌ను 2016లో అతని కుటుంబం స్థానిక షూటింగ్ రేంజ్‌లో చేర్చడంతో షూటింగ్ ప్రపంచానికి పరిచయం అయ్యారు. ఈ క్రీడ పట్ల అతను త్వరగా ఆకర్షితుడయ్యాడు. ప్రతిరోజూ షూటింగ్ రేంజ్‌కి హాజరయ్యేవాడు. మొదట్లో పారాలింపిక్ పోటీల గురించి తెలియకపోయినా, తోటి అథ్లెట్లతో పోటీపడటానికి ఆసక్తి చూపేవాడు. అయినప్పటికీ, అతని సహజ ప్రతిభ, షూటింగ్ పట్ల అతనికి గల మక్కువ కారణంగా అందరి దృష్టినీ ఆకర్షించాడు.

ఒక్కో మెట్టు ఎదుగుతూ: స్థానిక ప్రతిభ నుండి అంతర్జాతీయ స్టార్ వరకు

మనీష్ ప్రతిభకు అనతి కాలంలోనే మంచి గుర్తింపు లభించింది. శిక్షణ ప్రారంభించిన కొద్ది కాలానికే కోచ్ జై ప్రకాష్ నౌటియాల్ అతని సామర్థ్యాన్ని గుర్తించి శిష్యునిగా స్వీకరించారు. పారా–షూటింగ్ విభాగంలో అతనికి మార్గనిర్దేశం చేశారు. మనీష్ 2017 బ్యాంకాక్ ప్రపంచ కప్‌లో అంతర్జాతీయ స్థాయిలో అరంగేట్రం చేశారు. ఆ పోటీలలో అతను ఖ1 ? 10మీటర్ ఎయిర్ పిస్టల్ రాఉ1 ఈవెంట్‌లో ఏకంగా స్వర్ణం సాధించారు. అతను ఈ పోటీల్లో అగ్రస్థానాన్ని సాధించడమే కాకుండా, అర్హత రౌండ్, తుది రౌండ్ పోటీలు రెండింటిలోనూ జూనియర్ స్థాయి ప్రపంచ రికార్డులు కూడా నెలకొల్పారు. మంచి నైపుణ్యం గల కోచ్ జై ప్రకాష్ నౌటియాల్, అలాగే జాతీయ కోచ్ సుభాష్ రాణాల మార్గదర్శకత్వంలో మనీష్ సాధించిన అనేక విజయాలలో ఇది మొదటిది.

గడిచిన కొన్ని సంవత్సరాలలో, మనీష్ 2020 టోక్యో పారాలింపిక్స్‌లో ఖ4 మిక్స్‌డ్ 50 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో బంగారు పతకం, ఏషియన్ పారా గేమ్స్‌లో పలు పతకాలతో పాటు అనేక విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు. వివిధ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, ప్రపంచ కప్ పోటీలలో అతని స్థిరమైన ప్రదర్శన అతనిని ప్రపంచంలోని అగ్రశ్రేణి పారా–షూటర్‌ల సరసన నిలిపింది.

ప్రభుత్వ మద్దతు: అతని విజయంలో కీలకం

అథ్లెట్‌గా అతని అభివృద్ధిలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల మద్దతు కీలకంగా ఉంది. వాటి ద్వారా మనీష్ విజయ యాత్రకు మంచి మద్దతు లభించింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టీఓపీఎస్), ఖేలో ఇండియా వంటి కార్యక్రమాలు అతనికి శిక్షణకు, పోటీలకు ఆర్థిక సహాయం అందించాయి. అలాగే ఢిల్లీలోని డా. కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్ వంటి అగ్రశ్రేణి సౌకర్యాలు అతనికి అందుబాటులోకి వచ్చాయి. అంతేగాక, అతను దక్షిణ కొరియా, క్రొయేషియా, యూఏఈ, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, పెరూ వంటి దేశాలలో విదేశీ ఆటగాళ్లతో పోటీపడే అవకాశాల నుండి మంచి ప్రయోజనం పొందారు. ఈ సమగ్ర మద్దతు వ్యవస్థ మనీష్ అత్యున్నత స్థాయి శిక్షణకు, ప్రపంచంలోని అత్యుత్తమ వ్యక్తులతో పోటీ పడేందుకు వీలు కల్పించింది.

పారిస్ 2024 పారాలింపిక్స్ లో విజయం: చిరస్మరణీయ రజతం

పారిస్ 2024 పారాలింపిక్స్ లో ఖ1 – పురుషుల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ రాఉ1 ఈవెంట్‌లో రజత పతకాన్ని గెలవడం ద్వారా మనీష్ నర్వాల్ మరోసారి తన అసాధారణ ప్రతిభను, సంకల్పాన్ని చాటారు. ప్రపంచంలోని అత్యుత్తమ పారా–షూటర్‌లతో పోటీ పడుతున్న మనీష్ తన పూర్తిస్థాయి ఖచ్చితత్వం, ఏకాగ్రతను కనబరిచి రజతం సాధించాడు. తద్వారా తన కెరీర్‌లో మరో అద్భుత విజయాన్ని నమోదు చేశాడు.

పారా–క్రీడలలో అత్యున్నత వేదికపై అత్యంత ఒత్తిడిలో మనీష్ సాధించిన ఈ విజయం చాలా ప్రత్యేకమైనది. హర్యానాలోని స్థానిక షూటింగ్ రేంజ్ నుండి పారిస్‌లోని పారాలింపిక్ పోడియం వరకు అతని ప్రయాణం, తన నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. అతని కోచ్‌లు, కుటుంబం, ప్రభుత్వం ద్వారా అతనికి లభించిన మద్దతు కూడా ఈ విజయాల్లో ముఖ్య భూమికను పోషించింది.

స్ఫూర్తిదాయక వారసత్వం

దేశం ఆశలు, కలలను మోస్తూ, పారా–షూటింగ్‌లో మనీష్ అద్భుత విజయాలను సాధిస్తున్నాడు. అతని విజయాలు భారతదేశానికి గర్వకారణం. పట్టుదల, అంకితభావం ద్వారా ఏదైనా సాధించవచ్చనే దానికి మనీష్ అత్యుత్తమ ఉదాహరణ. ఈ అద్భుతమైన అథ్లెట్‌కు మరింత ఉజ్వల భవిష్యత్తు ఉంది, అతను చరిత్ర నృష్టిస్తుంటే, నిన్నందేహంగా ప్రపంచమంతా చూస్తుంది.

రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది.. విప్ లక్ష్మణ్ కుమార్

కరీంనగర్, సెప్టెంబర్ 3 : రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలియజేశారు.

మంగళవారం జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో దోనూర్ గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో, కమలాపూర్ గ్రామంలో రూ.11 లక్షల వ్యయంతో, నేరెళ్ళ గ్రామంలో రూ.34 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాములను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసే ఇట్టి ఎరువుల గోదాములను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని, ఎరువుల విషయంలో ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగిందనీ, రుణాలు మాఫీ కానీ రైతులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రుణమాఫీ కాని రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు.

వాటిని త్వరలోనే పరిష్కరించి రుణమాఫీ వారికి వర్తింప చేస్తామని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను వందకు వంద శాతం అమలు చేయడం జరుగుతుందని, ఈ ప్రాంతానికి సంబంధించి లిఫ్ట్ లను కూడా గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వలన పూర్తిగా నిర్లక్ష్యానికి గురికావడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వాటికి మరమ్మతులు చేసి పునరుద్ధరిస్తామని, 2016 లో ప్రారంభమైన రోళ్ళ వాగును గత ప్రభుత్వ హయంలో పూర్తి చేయలేదని, దానికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ నుండి కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు నా దృష్టికి తీసుకురావడం జరిగిందనీ, అట్టి విషయాన్ని కూడా జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి దాన్ని కూడా పూర్తి చేస్తామని,అదే విధంగా పత్తిపాక నియోజకవర్గ ప్రాంత రైతాంగానికి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి ధర్మపురి నీరు అందిస్తామన్నారు.

జీఐఎస్ ఆధారిత సాఫ్ట్వేర్ ద్వారా జాతీయ రహదారుల్లో ట్రాఫిక్ ఇబ్బందుల తొలగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :టోల్ ప్లాజాల వద్ద అవరోధాలు లేని ప్రయాణం అందించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ నెలకొల్పిన భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ(ఐహెచ్ఎంసీఎల్) జీఐఎస్ ఆధారిత సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేసింది. ఈ రియల్ టైం మానిటరింగ్ వ్యవస్థ ద్వారా టోల్ ప్లాజాల వద్ద సమయం ఆదా కానుంది. వెబ్ ఆధారిత సాఫ్ట్ వేర్ ద్వారా ప్రత్యక్ష మానిటరింగ్ చేసేందుకు ఎన్ హెచ్‌ఏఐ రద్దీ ఎక్కువగా ఉండే 100 టోల్ ప్లాజాలను ఎంపికచేసింది. జాతీయం హదారి హెల్ప్ లైన్ 1033కు వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ టోల్ ప్లాజాలను గుర్తించారు. దశలవారీగా ఈ మానిటరింగ్ వ్యవస్థను మిగిలిన టోల్ ప్లాజాలకు విస్తరించనున్నారు.

టోల్ ప్లాజా పేరు, ప్రాంతంతో పాటు వాహనాల క్యూ పొడవు(మీటర్లలో), వేచి ఉండాల్సిన సమయం, వాహనాల వేగం తదితర సమాచారాన్ని ఈ సాఫ్ట్వేర్ తెలియజేస్తుంది. నిర్ణీత పరిమితి కంటే ఎక్కువ వాహనాలు క్యూలో ఉంటే ఏ లేన్లోకి వెళ్లాలో సూచిస్తుంది.దే

కొత్తగా 309 కిమీ రైలు మార్గానికి మంత్రివర్గం ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :రైల్వే మంత్రిత్వ శాఖ దాదాపు రూ.18,036 కోట్ల ఖర్చుతో నిర్మించాలని ప్రతిపాదించిన ఒక కొత్త రైలు మార్గం ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదాన్ని తెలిపింది. ఇండోర్ కు, మన్మాడ్ కు మధ్య ప్రతిపాదించిన ఈ కొత్త రైలు మార్గం ప్రత్యక్ష సంధాన సదుపాయాన్ని కల్పించడంతోపాటు, ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరుస్తుంది.

వీటితోపాటు భారతీయ రైల్వేల సామర్థ్యాన్ని వృద్ధి చేస్తుంది. అలాగే, సేవల పరంగా రైల్వేల విశ్వాసనీయతను పెంచనున్నది. నవ భారతాన్ని ఆవిష్కరించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు ఆయా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడడం ద్వారా అక్కడి ప్రజలను ఆత్మనిర్భర్ వైపు నడుపుతుంది. దీనితో వారికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు/స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

బహుళయుత అనుసంధానానికి ఉద్దేశించిన 'పిఎమ్-గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్' అమలు ఫలితమే ఈ ప్రాజెక్టు. ప్రజలతో పాటు వస్తు రవాణా నిరంతరాయంగా కొనసాగేందుకు ఏకీకృత ప్రణాళికలను అమలు చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టు మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలలోని ఆరు జిల్లాల మీదుగా వెళుతుంది. కొత్త రైలు మార్గం వల్ల భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్ వర్క్ సుమారు 309 కిలో మీటర్ల మేరకు పెరుగుతుంది.

ఈ ప్రాజెక్టు వల్ల కొత్తగా 30 స్టేషన్లు వస్తాయి. ఫలితంగా, ఆకాంక్ష జిల్లా అయిన బడ్ వానీకి రైలు మార్గం అందివస్తుంది. కొత్త రైలు లైను ప్రాజెక్టు సుమారుగా ఒక వేయి గ్రామాలకు, దాదాపు 30 లక్షల మంది జనాభాకు రైలు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తుంది.

దేశంలో పశ్చిమ/నైరుతి ప్రాంతం నుంచి మధ్య భారత ప్రాంతానికి మధ్య దూరాన్ని తగ్గించడం వల్ల ఆయా ప్రాంతాల్లో పర్యాటక రంగానికి ప్రోత్సాహం లభిస్తుంది. ఇది శ్రీ మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగ దేవాలయం నహా ఉజ్జయిని-ఇండోర్ ప్రాంతాలలోని వేరు వేరు పర్యాటక/ధార్మిక క్షేత్రాలను సందర్శించే యాత్రికుల సంఖ్యను పెంచనుంది.

ఈ ప్రాజెక్టు జెఎన్‌పిఎ, ఇతర రాష్ట్రాల ఓడరేవుల నుండి పితంపూర్ ఆటో క్లస్టర్ కు నేరుగా సంధానాన్ని అందించనుంది (పితంపూర్ ఆటో క్లస్టర్ లో 90 పెద్ద యూనిట్లతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు 700 వరకు ఉన్నాయి). ఈ ప్రాజెక్టు మధ్య ప్రదేశ్ లో సిరిధాన్యాలను పండించే జిల్లాలకు, మహారాష్ట్రలో ఉల్లిగడ్డలను పండించే జిల్లాలకు మధ్య ప్రత్యక్ష అనుసంధానాన్ని సమకూర్చనుంది. ఫలితంగా ఆయా ఫలసాయాలను దేశంలో ఉత్తరాది ప్రాంతాలకు, దక్షిణాది ప్రాంతాలకు పంపిణీ చేయడానికి మార్గం మరింత సుగమం కానుంది.

వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు, కంటైనర్లు, ఇనుప ముడి ఖనిజం, ఉక్కు, సిమెంటు, పిఒఎల్ వంటి సరుకుల రవాణాకు ఇది ఒక ముఖ్య మార్గం. సామర్థ్యం పెంపుదల పనుల వల్ల దాదాపు ఏటా 26 మిలియన్ టన్నుల మేర అదనంగా సరకు రవాణా చేయడానికి ఈ ప్రాజెక్టు తోడ్పడనుంది. రైల్వేలు పర్యావరణపరంగా మిత్రపూర్వకమైన, శక్తిని ఆదా చేసే తరహా రవాణా మాధ్యం కావడం వల్ల దేశంలో లాజిస్టిక్స్ సంబంధిత వ్యయాన్ని కనీస స్థాయికి తగ్గించుకోవడంతో పాటు వాతావరణ సంబంధిత లక్ష్యాల సాధనలో రైల్వే సహాయకారి కానుంది. దీనికి తోడు, రైల్వేలు చమురు దిగుమతిని 18 కోట్ల లీటర్ల మేరకు తగ్గించడంలో, కార్బన్ డయాక్సైడ్ (ఆూ2) ఉద్గారాలను కుదించడంలో దోహదం చేయనుంది. 138 కోట్ల కిలో గ్రాముల మేరకు కార్బన్ డయాక్సైడ్ (ఆూ2) ఉద్గారాలు తగ్గడమంటే అది 5.5 కోట్ల మొక్కలను పెంచడంతో సమానం అని అన్వయం చెప్పుకోవచ్చు.

భారత్ ఆర్థిక వృద్ధిని 7 శాతానికి సవరించిన ప్రపంచ బ్యాంక్

వాషింగ్టన్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : భారత స్థూల జాతీయోత్పత్తి(జిడిపి)ని ప్రపంచ బ్యాంక్ సవరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7 శాతం ఉండొచ్చని అంచనా వేసింది. గతంలో 6.6 శాతం ఉండొచ్చని అంచనా వేసిన ప్రపంచ బ్యాంకు తాజాగా తన అంచనాను మార్చుకుంది. వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడ్డంతో ఈ అంచనా మార్చుకున్నట్లు తెలుస్తోంది. ప్రపంచ భౌగోలిక రాజకీయ సవాళ్లున్నప్పటికీ భారత్ ఆర్థిక వ్యవస్థ రాణిస్తుందని పేర్కొంది.ఇటీవలి ఆర్ బిఐ ద్రవ్యోరపతి విధాన సమీక్ష సమావేశంలో భారత్ తొలి త్రైమాసికంలో 7.1 శాతం వృద్ధి నమోదు చేయొచ్చని అంచనా వేసింది. కాగా ప్రపంచ బ్యాంక్ భారత వృద్ధి 7 శాతం ఉండొచ్చని పేర్కొంది.

స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధన క్షేత్ర నిర్మాణ ట్రస్ట్

న్యూఢిల్లీ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్ కరపత్రాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేతల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ యొక్క స్వతంత్ర సమరయోధుల ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్ర నిర్మాణంలో భాగంగా బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిశర వేగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్రస్థాయి పనులు జరుగుటకు భారతదేశ ప్రజలు నలుమూలల నుండి భాగస్వాములై స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చే దిశలో ముందుకు వెళ్లాలని పిలుపునిచారు.. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అవినీతిని నిర్మూలించడానికి చేపట్టిన హైడ్రాను స్వాగతిస్తున్నామని తెలియజేశారు. త్వరలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో, ప్రజాస్వామ్య విలువలు తెలవకుండా, స్వాతంత్ర సమరయో ధుల విలువలు తెలియకుండా మూర్ఖత్వంగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డ కొందరు నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు జైలు పాలవడం ఖాయమని సంబంధిత ఆధార పూరితమైన పత్రికా నివేదికలను దృష్టిలో ఉంచుకొని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్రస్థాయి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారు, తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు, ప్రముఖ కీలక కాంగ్రెస్ పార్టీ రాజకీయ నేతలు వైనంవల్లి హనుమంతరావు, మధుయాష్కి గౌడ్, మహేష్ గౌడ్, తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి గారు మరియు తెలంగాణ రాష్ట్ర వివిధ పార్టీల ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు వేస్తూంటూ ఉండి క్షేత్రస్థాయి అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, మరియు వివిధ రాష్ట్రాల ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నేతలు, వివిధ సంఘాల నుండి ప్రముఖులు పాల్గొన్నారు.

గోదారమ్మ అర్చకుల ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 3 :శాంతించు గోదారమ్మ అంటూ మంగళవారం బాసర పుణ్యక్షేత్రం వద్ద ఆలయ అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గోదావరి నది ఉగ్రరూపంగా ప్రవహిస్తుంది.ప్రాణం నష్టం, ఆస్తి నష్టం కలగకుండా ఉదయం ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ పూజారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రోచ్చరణలతో మంగళవాయిద్యాలతో శాంతి పూజను నిర్వహించి గోదారమ్మకు సారె ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయరామరవు, భక్తులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో విజన్ జమ్మూకాశ్మీర్ @ 2047: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :విజన్ జమ్మూకాశ్మీర్ ఏ2047కు డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చోదకంగా ఉంటుందని, విజన్ ఇండియా ఏ2047లో అది అంతర్భాగమని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిష్మాత్మక జమ్మూకాశ్మీర్ ఏ 2047 దార్శనికతను ఆయన వివరించారు.

రాబోయే జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు కీలకమైన మైలురాయిగా డాక్టర్ జితేంద్ర సింగ్ అభివర్ణించారు. ఈ ప్రాంత శక్తిమంతమైన ప్రజాస్వామిక ఆకాంక్షలను సాకారం చేస్తూ, దశాబ్ద కాలంలో తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.

దేశ చరిత్రలో ఈ ఎన్నికలు ముఖ్యమైన దశగా కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర), భౌగోళిక శాస్త్ర సహాయ మంత్రి (స్వతంత్ర); పీఎంవో- అణుశక్తి విభాగం- అంతరిక్ష విభాగం- సిబ్బంది, ప్రజా వ్యవహారాలు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ అభివర్ణించారు. ప్రధాని నరేంద్రమోదీ క్రియాశీల నాయకత్వమే ఈ పురోగతికి కారణమని పేర్కొన్నారు.

2014 మే 26న ప్రధాని మోదీ పదవీ కాలం మొదలైనప్పటి నుంచి జాతీయ స్థాయిలో అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టిన విషయాన్ని జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. ప్రాంతీయ స్థాయిలోనూ అవి గణనీయమైన సానుకూల ప్రభావాన్ని చూపాయన్నారు. కాలం చెల్లిన ఆంక్షల నుంచి ప్రధాని మోదీ ప్రభావవంతంగా భారత్ ను విముక్తం చేశారని ఆయన ఉద్ఘాటించారు.

స్థానిక స్వపరిపాలన సంస్థల్లో పరివర్తనను డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రముఖంగా ప్రస్తావించారు. జమ్మూకాశ్మీర్ లో తీవ్రవాదం అంతమవుతోందని, స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి జిల్లా పరిషత్తులు ఏర్పాటవుతున్నాయని అన్నారు.

దశాబ్దాల క్రితమే 73వ, 74వ రాజ్యాంగ సవరణలు అమలైనప్పటికీ, గత నాయకుల దురుద్దేశాలు, స్వార్థ ప్రయోజనాల వల్ల జమ్మూకాశ్మీర్ లో అవి అమలుకు నోచుకోలేదన్నారు. ఈ ప్రాంత పరివర్తనలో అధికరణ 370 రద్దు కీలకమైన ముందడుగుగా పేర్కొన్నారు.

విజన్ 2047 అంతర్జాతీయంగా, దేశీయంగా ఎలా ప్రభావం చూపుతుందో డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. మనం 2024 కోణంలో 2047ను చూస్తే, ప్రస్తుత అనేక భావనలకు కాలం చెల్లిపోతుందని స్పష్టంగా పేర్కొన్నారు. 1950లలో టెలివిజన్ రాకతో 1960లో యూఎస్ అధ్యక్ష రాజకీయాల్లో వచ్చిన పెనుమార్పులతో ప్రస్తుత భారత రాజకీయాలను ఆయన పోల్చారు. ప్రధాని మోదీ నాయకత్వం వల్లే భారత్ ఈ స్థితిలో నిలవగలిగిందని స్పష్టం చేశారు.

కేంద్రంలోనూ, జమ్ముకాశ్మీర్ లోనూ 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఒక వరం లాంటిదని జితేంద్ర సింగ్ ఉద్ఘాటించారు. మూడు కీలక రంగాల్లో పరివర్తనపై అది దృష్టిపెడుతుంది: ఎ) ప్రజాస్వామ్య సంస్థల ప్రజాస్వామ్యీకరణ: ప్రజాస్వామిక ప్రక్రియల పునరుద్ధరణ, విస్తరణ. ఎ) స్వపరిపాలన: స్థానిక స్వపరిపాలన సామర్థ్యాన్ని పెంపొందించడం. సి) అన్వేషించని రంగాల్లో పరిశోధన ద్వారా అభివృద్ధి: అరోమా మిషన్ ద్వారా వినూత్నమైన వ్యవసాయ అంకుర సంస్థల వంటి కొత్త అభివృద్ధి అవకాశాల ఆవిష్కరణ. ఇది ఈ ప్రాంతంలో వేలాది మంది యువతకు ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలను సృష్టించింది.

గతంలో స్థానిక పాలన, ఎన్నికల ప్రక్రియల్లో అతితక్కువ ఓట్లతోనే ప్రతినిధులు ఎన్నికవడం వంటి అసంబద్ధ చర్యలను ఆయన గుర్తు చేశారు. ఈ పద్ధతిని పార్లమెంటులో వ్యతిరేకిస్తూ, ఎన్నికల ప్రాతినిధ్యానికి కనీస పరిమితిని ఏర్పాటు చేయాలని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రతిపాదించారు.

గత అయిదేళ్లలో జరిగిన చారిత్రక మార్పులు జమ్ముకాశ్మీర్ లో ప్రజాస్వామ్య ఆకాంక్షల వికాసానికి; అక్కడ స్థిరత్వం, శాంతియుత పరిస్థితులు నెలకొనడానికి దోహదపడ్డాయని డాక్టర్ జితేంద్రసింగ్ పేర్కొన్నారు. ఇటీవలి లోకసభ ఎన్నికల్లో జాతీయ సగటుతో సమానంగా అక్కడ దాదాపు 60 శాతం పోలింగ్ నమోదైందని గుర్తుచేశారు. జమ్ముకాశ్మీర్ ను ప్రధాన స్రవంతితోలోకి తేవాల్సిన ఆవశ్యకతను పునరుద్ఘాటించారు.

ఫిర్యాదుల పరిష్కారానికి సీపీజీఆర్ఎంఎస్ నమూనాను మంత్రి ప్రశంసించారు. దాదాపు 97-98 శాతం ఫిర్యాదులకు అది పరిష్కారం అందిస్తుంది. సాంకేతిక పురోగతిని కూడా మంత్రి ప్రస్తావించారు. రైతులకు సంబంధించి డ్రోన్ల ద్వారా పంట పొలాల్ని మ్యాపింగ్ చేయడం... స్థానిక సమూహాలకు సాధికారత వస్తుందన్నారు.

చెంచులు సురక్షితం!

-రెస్క్యూ చేసి కాపాడిన పోలీసులు
-వేటకు వెళ్లి.. అక్కడే చిక్కుకుపోయారు
-డిండి వాగుకు పోటెత్తిన వరద నీరు
-సమాచారం అందుకున్న నల్గొండ ఎస్పీ
-డ్రోన్ సాయంతో బాధితులున్న ప్రదేశం గుర్తింపు
-రంగంలోకి దిగిన పోలీసు రెస్క్యూ టీమ్
-పది మందిని సురక్షితంగా కాపాడిన పోలీసులు
-అభినందించిన తెలంగాణ డీజీపీ జితేందర్

నల్గొండ, సెప్టెంబర్ 3 :డిండి వాగులో చిక్కుకున్న చెంచులు సురక్షితంగా బయటపడ్డారు. వాగులో చిక్కుకున్న పది మందిని పోలీసు రెస్క్యూ బృందాలు రక్షించాయి. గోనబోయినపల్లికి చెందిన చెంచులు ఆగస్టు 31వ తేదీన చేపల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో అచ్చంపేట మండలం సిద్ధాపూర్ వద్ద డిండి వాగులో వారు చిక్కుకుపోయారు. తాము వాగులో చిక్కుకుపోయినట్లు గ్రామస్తులకు సోమవారం సమాచారం అందించారు. దీంతో నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అప్రమత్తమయ్యారు.

ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన జిల్లా పోలీసులు.. డ్రోన్ కెమెరాల సహాయంతో వారున్న ప్రదేశాన్ని గుర్తించారు.

వరద నీటిలో చిక్కుకుపోయిన బాధితులకు తొలుత ఆహార పదార్థాలను అందించారు. అయితే.. వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్‌ను నిలిపివేశారు. మంగళవారం ఉదయం నాగర్‌కర్నూల్ పోలీసుల సహాయంతో వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చారు. సహాయక చర్యల్లో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లు పాల్గొన్నారు. కాగా, చెంచులను రక్షించిన పోలీసులను డీజీపీ జితేందర్ అభినందించారు.

సామాజిక, ఆహారపు అలవాట్ల మార్పుతో పోషకాహార లోప నివారణ: శ్రీ జిష్ణు దేవ్ వర్మ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :'పోషణ్ మాన్ (జాతీయ పోషకాహార మాసోత్సవం)' సందర్భంగా కేంద్ర సమాచార సంస్థ (సీబీసీ) ఆధ్వర్యంలో 'అందరికీ పోషకాహారం'పై హైదరాబాద్ లో నిర్వహిస్తున్న అయిదు రోజుల సమగ్ర సమాచార, అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ సోమవారం ప్రారంభించారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్), భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) వంటి జాతీయ సంస్థల నుంచి శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొంటారు.

సదస్సులో తాజా ఆహార మార్గదర్శకాలు, స్థూల-సూక్ష్మ పోషకాల ప్రాధాన్యం, ఆహారంలో పోషక వివరాలను గుర్తించే విధానం వంటి అంశాలతో కూడిన ఫోటో ప్రదర్శనను నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించిన వివిధ చిత్రాలు తాలూకు వివరాలను పీఐబీ, సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ దగ్గరుండి గవర్నర్ కు వివరించారు. ఎన్ఐఎన్, ఎఫ్ఎస్ఎస్ఏఐల సమన్వయంతో కేంద్ర సమాచార సంస్థ కచ్చితమైన సమాచారాన్ని సేకరించి ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించింది. అయిదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 'అందరికీ పోషకాహారం' ఇతివృత్తంపై మొత్తం 40 అంశాలను ప్రదర్శించారు. ఇలా తెలుగులో ఏర్పాటు చేయడం వల్ల సమాచారం మరింత ఎక్కువ మందికి చేరుతుందంటూ గవర్నర్ ప్రశంసించారు. ఐసీఎంఆర్ జాతీయ పోషకాహార సంస్థ, రాష్ట్ర మహిళాభివృద్ధి-శిశుసంక్షేమ శాఖ, కేంద్ర ప్రచురణల విభాగం, న్యూట్రి హబ్, భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ, విశ్వవిద్యాలయ ఆహార-పోషక విభాగం కూడా ఈ కార్యక్రమంలో స్టాళ్లు ఏర్పాటు చేశాయి.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, ''వివిధ రకాల సంస్కృతులు, భాషలతో కూడిన వైవిధ్యభరితమైన మన దేశంలో పోషకాహార అంశాలపై అవగాహనతో కూడిన సమాచారాన్ని ప్రజలందరికీ చేరవేయడం ఒక సవాలు" అని అన్నారు. సృజనాత్మక వ్యూహాల ద్వారా ఈ సవాళ్లను పరిష్కరించి పోషకాహారంపై సామాజిక నడవడికలో పరివర్తన తేవడమే పోషణ్ అభియాన్ లక్ష్యమని ఆయన అన్నారు.

పోషకాహారంపై సందేశాలతో బుర్రకథ, పల్లె సుద్దుల వంటి జానపద కళారూపాలను గవర్నర్ వీక్షించి, ఆ ప్రయత్నాన్ని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా కూడా ఈ తరహా ప్రయత్నాలు చేయాలని సూచించారు. రక్తహీనత నిర్మూలన, విటమిన్లు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడంపై కళారూపాల ద్వారా సందేశం అందించడం వల్ల అది కౌమార బాలికలు, గర్భిణులు, బాలింతలు సహా చేరాల్సిన వారందరికీ చేరుతుందని ఆయన అన్నారు.

'వికసిత్ భారత్' సాధించే దిశగా ప్రభుత్వంతో కలసి అడుగేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. దీనిలో ఆర్థికాభివృద్ధి మాత్రమే కాకుండా శారీరక, మానసిక శ్రేయస్సు మిళితమై ఉందన్నారు. 'పోషణ్ బీ పఢాయి బీ పథకం' అంగన్వాడీ కేంద్రాలను పోషకాహారం, విద్య అందించే సమీకృత హబ్ లుగా మారుస్తుందని తెలిపారు. ఈ విధానం శారీరక, మానసిక వికాసం పెంపొందించి మంచి భవిష్యత్తు ఇస్తుందన్నారు.

పీఐబీ, సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ మాట్లాడుతూ "ఇటీవలే ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో భావిపౌరులైన చిన్నారులకు పోషకాహార ఆవశ్యకత గురించి ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించేందుకు అందరూ తమ వంతు పాత్ర పోషించాలని ప్రధాని పిలుపునిచ్చారని, దాన్ని సాకారం చేసే దిశగా చేపట్టిన చిరు ప్రయత్నమే ఈ ఫొటో ఎగ్జిబిషన్" అని తెలిపారు.

జాతీయ పోషకాహార సంస్థ ఐసీఎంఆర్ జీవ రసాయన శాస్త్ర విభాగ అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ జి భాను ప్రకాశ్ రెడ్డి, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎమ్ విజ్జుల్లత, మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి విభాగ అధికారులు, తెలంగాణా ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్(ప్రధానమంత్రి సమగ్ర పోషణ పథకం) కార్యక్రమాన్ని రాజస్థాన్ లోని ఝున్ ఝునుం జిల్లాల్లో మార్చి8, 2018న ప్రధానమంత్రి ప్రారంభించారు. కౌమార బాలికలు, గర్భిణీలు, బాలింతలు, 0-6 ఏళ్ల వయసున్న పిల్లల్లో పోషకాల స్థాయి పెంచడంపై ఈ పథకం దృష్టి సారిస్తుంది.

రూ.2,817 కోట్ల వ్యయంతో కూడిన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు మంత్రిమండలి ఆమోదం: కేంద్ర వాటా రూ. 1,940 కోట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :కేంద్ర వాటా రూ.1,940 కోట్లతో కలిపి మొత్తం రూ.2,817 కోట్ల వ్యయంతో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కు కేంద్ర మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన నేడు కేంద్ర మంత్రిమండలి సమావేశం జరిగింది.

డిజిటల్ వ్యవసాయ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి వివిధ కార్యక్రమాలను ఒకే గొడుగు కిందకు తెచ్చే పథకంగా ఈ మిషన్ రూపొందించారు. డిజిటల్ జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (డీజీసీఈఎస్) అమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అకడమిక్, పరిశోధన సంస్థల ద్వారా ఇతర ఐటీ కార్యక్రమాలను చేపట్టడం వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దీని ద్వారా ఏర్పాటవుతుంది.

ఇటీవలి సంవత్సరాలలో డిజిటల్ గుర్తింపులను అందుబాటులోకి తేవడమే కాకుండా, సురక్షితమైన చెల్లింపులు, లావాదేవీల ద్వారా పాలన, సేవా పంపిణీని భారతదేశ డిజిటల్ విప్లవం మార్చివేసింది. ఇది ఆర్థిక, ఆరోగ్య సంరక్షణ, విద్య, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించింది, పౌర-కేంద్రీకృత డిజిటల్ పరిష్కారాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపింది.

వ్యవసాయ రంగంలో ఇలాంటి పరివర్తన కోసం, ప్రభుత్వం 2023-24 కేంద్ర బడ్జెట్‌లో, వ్యవసాయానికి సంబంధించిన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రూపొందించనున్నట్టు ప్రకటించింది. ఇంకా, 2024-25 బడ్జెట్‌లో, వ్యవసాయ రంగానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) చొరవను మరింత పెంచుతామని కూడా ప్రకటించింది. రైతుల ప్రామాణికమైన జనాభా వివరాలు, వారి చేతిలో ఉన్న భూములు, సాగులో ఉన్న పంటలతో కూడిన సమగ్ర, ఉపయోగకరమైన డేటాను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ). రాష్ట్ర ప్రభుత్వ విధానం ప్రకారం ఇందులో రైతులు, కౌలు రైతులు ఉంటారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల సంబంధిత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అనుసంధానించి ఉంటుంది. పశువులు, మత్స్య సంపద, భూసారం, ఇతర వృత్తులు, కుటుంబ వివరాలు, పథకాలు, ప్రయోజనాలు పొందిన రైతుల డేటాను ఉపయోగిస్తారు. ఇది వ్యవసాయంలో వినూత్నమైన రైతు-కేంద్రంగా డిజిటల్ సేవలకు మార్గం వేస్తుంది. వికసిత భారత్-2047 విజన్‌తో అనుసంధానం చేస్తూ, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు ముఖ్యమైనదిగా వ్యవసాయంలో డీపీఐ కీలకపాత్ర పోషిస్తుంది.

వరద సహాయక చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం విఫలం

-సహాయక చర్యలపై హరీశ్ రావు వ్యాఖ్యలు

ఖమ్మం సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మాజీ మంత్రి హరీశ్ రావు మంగళవారం ఖమ్మం జిల్లాలోని వరద ప్రాంతాల్లో పర్యటించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. వరదల్లో సర్వం కోల్పోయి బాధితులు కట్టు బట్టలతో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల్లో 30 మంది చనిపోతే ప్రభుత్వం 15 మందే చనిపోయారని చెబుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతుల కుటుంబాలకు ఏదో తూతూ మంత్రంగా నష్టపరిహారం ప్రకటించారని, మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో వరదలకు ఇంత భారీ నష్టం జరిగినా కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఎన్ డిఆర్ఎఫ్ బలగాలను పంపలేదని హరీశ్ రావు ప్రశ్నించారు. వరద సహాయక చర్యల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు. వర్షం తగ్గిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగలేదన్నారు. వరద బాధితులు మంచి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

పాల పాకెట్ల కోసం విన్నపాలు

అమరావతి, సెప్టెంబర్ 3:భారీ వర్షానికి వరదలో మునిగిన విజయవాడలో పాల కొరత ఏర్పడింది. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు అమాంతం పాల రేట్లు పెంచేశారు. అర లీటర్ పాల ప్యాకెట్ ధర రూ.70-80 వరకు విక్రయిస్తున్నారు. ఇళ్లలో పిల్లలు ఉన్నారని, కనీసం ఒక్క ప్యాకెట్ అయినా పాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాగా, విజయ డెయిరీ, కృష్ణ మిల్క్

సుఖోయ్ విమానాల ఏరో ఇంజిన్ల కొనుగోలుకు క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :భారతీయ వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30 ఎంకెఐ విమానాల కోసం 240 ఏరో-ఇంజిన్లను హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేయాలనే నిర్ణయానికి భద్రతపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. దేశీయ కంపెనీల నుంచి కొనుగోలు చేసే విధానం కింద అన్ని పన్నులు, సుంకాలను కలుపుకొని రూ.26,000 కోట్ల విలువైన ఇంజిన్లను కొంటున్నారు. ఒక ఏడాది నుంచి 8 ఏళ్లలోపు సమయంలో ఈ ఇంజిన్లను హెచ్ ఏ ఎల్ అందిస్తుంది.

ఏరో ఇంజిన్ల కీలక విభాగాల దేశీయీకరణ కారణంగా ఈ ఇంజిన్ల విడిభాగాలు దేశీయంగా 54 శాతం వరకూ పెరిగాయి.

హెచ్ ఏ ఎల్ కు చెందిన కోరాపుట్ డివిజనులో వీటిని తయారు చేస్తారు.

భారతీయ వైమానిక దళానికి చెందిన ఎస్ యు 30 ఎంకె ఐ విమానాలు అత్యంత శక్తివంతమైన యుద్ధ విమానాలు. హెచ్ ఏ ఎల్ తయారు చేస్తున్న ఏరో ఇంజిన్ల సరఫరాతో ఐఏఎఫ్ కీలక విడి విభాగాల అవసరాలు నెరవేరుతాయి. ఈ ఏర్పాటు కారణంగా, ఎలాంటి అడ్డంకులు లేని కార్యకలాపాలతో, దేశ రక్షణ సంసిద్ధత మరింత బలపడుతుంది.

ముందస్తు చర్యలతో అంబర్‌పేటలో ముంపు సమస్య తప్పింది : ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : గత ఐదేండ్లుగా అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా పక్కా ప్రణాళికతో రూ.కోట్లాది వ్యయంతో వరద నీటి పైప్ లైన్ల పనులు ప్రక్షాళన చేయండతో అంబర్ పేటలో ముంపు సమస్య తప్పిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ శాంతినగర్‌లో స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలసి రూ.7లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తోన్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తీలో కలియతిరుగుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక సదుపాయల కల్పనకు తాము అధిక ప్రాధన్యత ఇచ్చామన్నారు. వరద నీటి పైప్ లైన్లు, డ్రైనేజీ పైప్ లైన్లు, రహదారుల ఆధునీకరణ, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాల్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేస్తన్నాయని అన్నారు. అయినా మందుస్తుగా తీసుకున్న చర్యలతో అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి ముంపు సమస్య ఏర్పడలేదన్నారు

భారత ప్రభుత్వానికి ముఖ్య విజ్ఞానశాస్త్ర సలహాదారు కార్యాలయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :చీఫ్ సైన్స్ అడ్వైజర్స్ రౌండ్ టేబుల్ (సిఎస్ఎఆర్) తాలూకు 2024వ సంచిక ను 6న ఫ్రాన్స్ లోని పారిస్ లో ఐక్య రాజ్య సమితి విద్య, విజ్ఞాన శాస్త్ర, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ప్రధాన కేంద్రం లో నిర్వహించనున్నారు. ఈ సమావేశాన్ని భారత ప్రభుత్వానికి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం, యునెస్కో లో నేచురల్ సైన్సెస్ సెక్టర్ లు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. జి-20 కూటమి కి 2023లో భారత్ అధ్యక్ష పదవీ బాధ్యతలను నిర్వహించిన కాలంలో ఈ చీఫ్ సైన్స్ అడ్వైజర్స్ రౌండ్ టేబుల్ (సిఎస్ఎఆర్) ను ప్రతిపాదించి, షెర్పా-ట్రాక్ కార్యక్రమంగా దీనిని మొదలు పెట్టారు.

''విజ్ఞానశాస్త్రాన్ని ఎటువంటి వరిమితులకు లోబడకుండా ప్రోత్సహించడం, జ్ఞానం పరంగా నెలకొన్న సౌష్టవ రాహిత్య సమస్యను పరిష్కరించడం, ప్రపంచ స్థాయిలో విజ్ఞానశాస్త్ర ఆధారిత సలహాల సంబంధిత సామర్థ్యాన్ని పటిష్ట పరచడం'' అనే విషయాలపై చర్చించడానికి ముఖ్య విజ్ఞానశాస్త్ర సలహాదారులు (సిఎస్ఎ) లేదా నామినేట్ చేసిన తత్సమాన అధికారుల నాయకత్వంలో 28 దేశాల ప్రతినిధి వర్గాలతో పాటు 6 అంతర్జాతీయ సంస్థలు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాలుపంచుకోనున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి భారత ప్రభుత్వానికి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, యునెస్కో అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (ఎడిజి - నేచురల్ సైన్సెస్) డాక్టర్ లిడియా బ్రిటో సహాధ్యక్షత వహించనున్నారు.

సిఎస్ఎఆర్ 2024 సెప్టెంబరు 6న ఆరంభం కావడాని కన్నా ముందు ఒక ఓపెన్ నాలెడ్జ్ సెషన్ ను నిర్వహిస్తారు. ఆ సదస్సులో విజ్ఞానశాస్త్రంలో విశ్వాసాన్ని పెంచడంలో విజ్ఞానశాస్త్ర సలహా యంత్రాంగాల ప్రభావాన్ని చర్చిస్తారు. దేశాల స్థాయి, ప్రాంతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలలో విజ్ఞానశాస్త్ర సలహాల సంబంధిత సామర్థ్యం పెంపుదలపై నిశిత ఆలోచనలను ప్రోత్సహిస్తారు. అలాగే, ఈ బహిరంగ సదస్సు ముఖ్య విజ్ఞానశాస్త్ర సలహాదారులకు, తత్సమాన హోదాను కలిగివుండేటటువంటి అధికారులకు, యునెస్కో లో వేరు వేరు సభ్యత్వ దేశాలకు చెందిన శాశ్వత ప్రతినిధి వర్గాలకు, ఇంకా అంతర్జాతీయ విజ్ఞానశాస్త్ర, విజ్ఞానశాస్త్ర సలహాలిచ్చే సంస్థల ప్రతినిధులకు మధ్య సంభాషణ జరగడానికి ఒక వేదికను సమకూర్చనుంది.

రౌండ్ టేబుల్ సమావేశం తాలూకు ఈ 2024 ఎడిషన్ దక్షిణాఫ్రికా నాయకత్వంలో, ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా ముందుకు తీసుకుపోయేందుకు బాటను పరచనుంది.

ఆంధ్రప్రదేశ్ లో భారత నౌకాదళ సహాయక చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :ఆంధ్రప్రదేశ్ లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదల నేపథ్యంలో స్థానిక అధికారుల అభ్యర్థన మేరకు భారత నావికా దళం సహాయక చర్యల్లో పాల్గొంటోంది. విశాఖపట్నంలోని తూర్పు నావికా దళ కమాండ్ కు చెందిన నౌకాదళ ఎయిర్ క్రాఫ్ట్, వరద సహాయక బృందాలు(ఎఫ్ ఆర్టీలు,) డైవింగ్ బృందాలు మానవతా సాయం, విపత్తు ఉపశమన(హెచ్ఏడీఆర్) చర్యలు చేపట్టాయి.

నాలుగు హెలికాప్టర్లు (రెండు ఏ ఎల్ హెచ్ , రెండు చేతక్), ఒక డోర్నియర్ ఎయిర్ క్రాఫ్ట్ ను గాలింపు, రక్షణ(ఎస్ఏఆర్) కార్యకలాపాల కోసం మోహరించారు. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న 22 మందిని రక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని వారికి 1000 కేజీలకు పైగా ఆహారపదార్థాలను జారవిడిచారు. సహాయ చర్యలను ముమ్మరం చేసేందుకు 10 ఎఫ్ ఆర్టీలను మోహరించారు.

అవసరమైన సహాయాన్ని అందించేందుకు అదనపు రక్షణ బృందాలు, నావికా దళ సహాయ పరికరాలతో సిద్ధంగా ఉన్నాయి.

52 కోట్లు దాటిన 'ఏక్ పేడ్ మా కే నామ్' చెట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడంలో దేశం కొత్త మైలు రాయిని చేరుకుందని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ తెలిపారు. ఈ ప్రచారం ద్వారా దేశ వ్యాప్తంగా 52 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ లో మంత్రి ఈరోజు పోస్ట్ చేశారు.

ప్రపంచ పర్యావరణ దినమైన జూన్ 5 న ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ 'ఏక్ పేడ్ మాకే నామ్' క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మెరుగైన భూవాతావరణం, సుస్థిరాభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

ఖమ్మంలో బిఆర్ఎస్ నేతల కార్లపై రాళ్ల దాడి

ఖమ్మం, సెప్టెంబర్ 3:ఖమ్మం వరద ప్రాంతాలలో పర్యటనకు వచ్చిన బిఆర్ఎస్ నేతల వాహనాలపై రాళ్ల దాడి జరిగింది.. మాజీ మంత్రులు సబితా,హరీశ్, పువ్వాడ, జగదీష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ లు ప్రయాణిస్తున్న వాహనాలపై ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించారు.. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి.. ఈ రాళ్ళ దాడిలో విరిగిన బీఆర్ఎస్ కార్యకర్త సంతోష్ రెడ్డి కాలు విరిగింది.. దీంతో ఆతడిని హాస్పటల్స్ కు తరలించారు.. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపు చేశారు.. అయితే ఈ రాళ్లదాడి కాంగ్రెస్ కార్యకర్తలు చేశారని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

కొత్తగా 309 కిమీ రైలు మార్గానికి మంత్రివర్గం

ఆమోద ముద్ర.. ముంబయి, ఇండోర్‌ల మధ్య తగ్గుతున్న దూరం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :రైల్వే మంత్రిత్వ శాఖ దాదాపు రూ.18,036 కోట్ల ఖర్చుతో నిర్మించాలని ప్రతిపాదించిన ఒక కొత్త రైలు మార్గం ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదాన్ని తెలిపింది. ఇండోర్ కు, మన్మాడ్ కు మధ్య ప్రతిపాదించిన ఈ కొత్త రైలు మార్గం ప్రత్యక్ష సంధాన సదుపాయాన్ని కల్పించడంతోపాటు, ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరుస్తుంది. వీటితోపాటు భారతీయ రైల్వేల సామర్థ్యాన్ని వృద్ధి చేస్తుంది. అలాగే, సేవల పరంగా రైల్వేల విశ్వాసనీయతను పెంచనున్నది. నవ భారతాన్ని ఆవిష్కరించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు ఆయా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడడం ద్వారా అక్కడి ప్రజలను ఆత్మనిర్భర్ వైపు నడుపుతుంది. దీనితో వారికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు/స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

బహుళయుత అనుసంధానానికి ఉద్దేశించిన 'పిఎమ్-గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్' అమలు ఫలితమే ఈ ప్రాజెక్టు. ప్రజలతో పాటు వస్తు రవాణా నిరంతరాయంగా కొనసాగేందుకు ఏకీకృత ప్రణాళికలను అమలు చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టు మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలలోని ఆరు జిల్లాల మీదుగా వెళుతుంది. కొత్త రైలు మార్గం వల్ల భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్ వర్క్ సుమారు 309 కిలో మీటర్ల మేరకు పెరుగుతుంది.

ఈ ప్రాజెక్టు వల్ల కొత్తగా 30 స్టేషన్లు వస్తాయి. ఫలితంగా, ఆకాంక్ష జిల్లా అయిన బడ్ వానీకి రైలు మార్గం అందివస్తుంది. కొత్త రైలు లైను ప్రాజెక్టు సుమారుగా ఒక వేయి గ్రామాలకు, దాదాపు 30 లక్షల మంది జనాభాకు రైలు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తుంది.

దేశంలో పశ్చిమ/నైరుతి ప్రాంతం నుంచి మధ్య భారత ప్రాంతానికి మధ్య దూరాన్ని తగ్గించడం వల్ల ఆయా ప్రాంతాల్లో పర్యాటక రంగానికి ప్రోత్సాహం లభిస్తుంది. ఇది శ్రీ మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగ దేవాలయం నహా ఉజ్జయిని-ఇండోర్ ప్రాంతాలలోని వేరు వేరు పర్యాటక/ధార్మిక క్షేత్రాలను సందర్శించే యాత్రికుల సంఖ్యను పెంచనుంది.

ఈ ప్రాజెక్టు జెఎన్‌పిఎ, ఇతర రాష్ట్రాల ఓడరేవుల నుండి పితంపూర్ ఆటో క్లస్టర్ కు నేరుగా సంధానాన్ని అందించనుంది (పితంపూర్ ఆటో క్లస్టర్ లో 90 పెద్ద యూనిట్లతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు 700 వరకు ఉన్నాయి). ఈ ప్రాజెక్టు మధ్య ప్రదేశ్ లో సిరిధాన్యాలను పండించే జిల్లాలకు, మహారాష్ట్రలో ఉల్లిగడ్డలను పండించే జిల్లాలకు మధ్య ప్రత్యక్ష అనుసంధానాన్ని సమకూర్చనుంది. ఫలితంగా ఆయా ఫలసాయాలను దేశంలో ఉత్తరాది ప్రాంతాలకు, దక్షిణాది ప్రాంతాలకు పంపిణీ చేయడానికి మార్గం మరింత సుగమం కానుంది.

వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు, కంటైనర్లు, ఇనుప ముడి ఖనిజం, ఉక్కు, సిమెంటు, పిఒఎల్ వంటి సరుకుల రవాణాకు ఇది ఒక ముఖ్య మార్గం. సామర్థ్యం పెంపుదల పనుల వల్ల దాదాపు ఏటా 26 మిలియన్ టన్నుల మేర అదనంగా సరకు రవాణా చేయడానికి ఈ ప్రాజెక్టు తోడ్పడనుంది. రైల్వేలు పర్యావరణపరంగా మిత్రపూర్వకమైన, శక్తిని ఆదా చేసే తరహా రవాణా మాధ్యం కావడం వల్ల దేశంలో లాజిస్టిక్స్ సంబంధిత వ్యయాన్ని కనీస స్థాయికి తగ్గించుకోవడంతో పాటు వాతావరణ సంబంధిత లక్ష్యాల సాధనలో రైల్వే సహాయకారి కానుంది. దీనికి తోడు, రైల్వేలు చమురు దిగుమతిని 18 కోట్ల లీటర్ల మేరకు తగ్గించడంలో, కార్బన్ డయాక్సైడ్ (ఆూ2) ఉద్గారాలను కుదించడంలో దోహదం చేయనుంది. 138 కోట్ల కిలో గ్రాముల మేరకు కార్బన్ డయాక్సైడ్ (ఆూ2) ఉద్గారాలు తగ్గడమంటే అది 5.5 కోట్ల మొక్కలను పెంచడంతో సమానం అని అన్వయం చెప్పుకోవచ్చు.

ఫార్మాసిటీకి భూములు ఇవ్వం

న్యాల్‌కల్, సెప్టెంబర్ 3 : ఫార్మాసిటీ వద్దే వద్దు.. తమకు జీవనాధారమైన భూములను ఇచ్చేది లేదంటూ సంగారెడ్డి జిలా న్యాల్‌కల్ మండలంలోని వడ్డి, దప్పూర్, మల్లి గ్రామాలకు చెందిన భూ బాధితులు, ప్రజలు ఆందోళనకు దిగారు. మంగళవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రధాన వీధు ల గుండా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, భూబాధితులు, ప్రజలు భారీ ర్యాలీ చేపట్టా రు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయ పరిసరాల్లోని న్యాల్‌కల్-ముంగి ప్రధాన రోడ్డు మార్గంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.

ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాణాలు పోయినా పర్వలేదు. ఫార్మాసిటీకి భూములు ఇవ్వలేమన్నారు. తమ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసే ఫార్మాసిటీతో ఈ ప్రాంతమే విషపూరితమయ్యే ప్రమాదముందని తెలిపారు. పచ్చని పొలాల్లో ఫార్మాసిటీ పేరుతో కోట్లాది రూపాయలు దండుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే ప్రాణాలైనా ఇస్తామని, వాటిని మాత్రం వదులుకునేది లేదని, ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే భయపడేదిలేదని స్పష్టం చేశారు. తమ గ్రామాల పరిధిలో ఫార్మాసిటీ ఏర్పాటు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. ఆనంతరం తహసీల్దార్ భూపాల్‌ను కలిసి ఫార్మాసిటీకి భూములు మాత్రం ఇచ్చేది లేదంటూ వినతి పత్రాన్ని అందజేశారు.

మహిళతో ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ వివాహేతరం సంబంధం

-భార్యను హత్య చేసిన భర్త
-ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్‌ల సస్పెండ్

చెన్నై సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఒక మహిళతో ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ వివాహేతరం సంబంధం పెట్టుకోవడంతో భార్యను భర్త హత్య చేశాడు. దీంతో ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్‌ను పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన సంఘటన తమిళనాడులోని కళ్లకురిచ్చి జిల్లాలో ఉళందూర్ పేటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. విల్లుపూర్ ప్రాంతంలో అశోక్(35), రమణి(32) అనే దంపతులు నివసిస్తున్నారు. తిరునావలూరు ఎస్ఐ నందగోపాల్‌తో రమణి వివాహేతర సంబంధం పెట్టుకుంది. దీంతో భార్యతో వలుమార్లు అశోక్ గొడవ పెట్టుకున్నాడు. దంపతులు మధ్య గొడవ తారాస్థాయికి చేరుకోవడంతో భార్యను భర్త ఈ నెల 19న హత్య చేశాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. భర్తను అదుపులోకి తీసుకొని విచారించగా ఎస్ఐ వివాహేతర సంబంధం వెలుగులోకి వచ్చింది. పెళుపురం రేంజ్ డిఐజి దిశా మిట్టల్ రంగంలోకి దిగి విచారించగా నిజమనే తేలడంతో ఎస్ఐ నందగోపాల్‌ను సస్పెండ్ చేశారు. రమణితో వివాహేతర సంబంధం పెట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ ప్రభాకరన్‌ను కూడా సస్పెండ్ చేశారు.

ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై దాడి చేయడం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం : కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 :ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గుండాలు దాడికి పాల్పడడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయడం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనమన్నారు.

ప్రజలకు సాయం చేతగాక సాయం చేస్తున్న వారిని చూసి ఓర్వలేక దాడికి తెగబడ్డారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలను నిర్లక్ష్యం చేస్తే.. బాధితులకు అండగా నిలబడడం తప్పా అంటూ ప్రశ్నించారు.

ప్రజలకు సేవ చేయడం చేతకాదని.. సేవ చేసేవారిపై మాత్రం దాడి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఎన్ని చేసినా సరే ప్రజల వద్దకు బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరన్నారు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారని.. సరైన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

గ్రేటర్‌ను చుట్టుముట్టిన వైరల్ ఫీవర్స్

-డెంగీ, మలేరియా,చికున్ గున్యా రోగాల తాండవం
-జలుబు, దగ్గు, జ్వరం,ఒంటి నొప్పుల వైరల్ ఫీవర్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : మూడు రోజులుగా కురుస్తున్న వానలతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. దీంతో వైరల్ ఫీవర్స్ గ్రేటర్‌ను చుట్టుముట్టాయి. వర్షం కారణంగా దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికున్ గున్యా వంటి విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మరో పక్కన జలుబు, దగ్గు, జ్వరం, ఒంటి నొప్పుల వంటి లక్షణాలతో వైరల్ ఫీవర్స్ జనాలను వణికిస్తున్నాయి. ఏ ఇంట్లో చూసినా జ్వర పీడితులే కనిపిస్తున్నారు. నగరంలోని దవాఖానలన్నీ జ్వర పీడితులతో కిక్కిరిసిపోతున్నాయి. బస్తీ దవాఖానలు సైతం సీజనల్ బాధితులతో కిటకిటలాడుతున్నాయి.

నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌లో రోజువారి ఓపీ 800 నుంచి 1500 దాటుతున్నట్లు దవాఖాన వర్గాలు తెలిపాయి.

ఉస్మానియా, గాంధీ దవాఖానల్లో సైతం రోజు వారి ఓపీ 3000 దాటుతున్నట్లు దవాఖాన వర్గాలు తెలిపాయి. ప్రధానంగా వైరల్ ఫీవర్స్, డెంగీ తదితర జ్వరాలకు సంబంధించిన జనరల్ మెడిసిన్ ఓపీ రోజువారి కంటే రెండు మూడు రెట్లు అధికంగా నమోదవుతున్నట్లు దవాఖానల అధికారులు చెబుతున్నారు. డెంగీ, మలేరియా, చికున్ గున్య వంటి విషజ్వరాల బాధితులను పక్కన పెడితే వైరల్ ఫీవర్స్ కేసులు రోజురోజుకు తీవ్రంగా పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

వైరల్ ఫీవర్స్ ఒకరి నుంచి మరొక్కరికి సోకుతుండటంతో ఈ కేసుల సంఖ్య పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇంట్లో ఒక్కరికి వస్తే చాలు, ఇతర కుటుంబ సభ్యులందరూ వైరల్ ఫీవర్స్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా విద్యా సంస్థలు, కార్యాలయాలు, రద్దీ ప్రాంతాల్లో ఈ వైరల్ ఫీవర్స్ ఒకరి నుంచి మరొక్కరికి వ్యాపిస్తున్నట్లు వైద్య నిపుణులు తెలిపారు. దీంతో పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో కూడా రోజు వారి ఓపీ 500 దాటుతోందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

పలు దవాఖానల్లో వైద్య సిబ్బంది సైతం వైరల్ ఫీవర్స్‌కు గురవుతున్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, వైరల్ ఫీవర్స్ గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సింప్టమ్యాటిక్ ట్రీట్‌మెంట్ తీసుకుంటే సరిపోతుందంటున్నారు వైద్యులు. మూడు నుంచి ఐదు రోజుల్లో వైరల్ ఫీవర్స్ తగ్గిపోతాయని, అప్పటికీ తగ్గకపోతే తదుపరి వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. డెంగీ, మలేరియా వంటి విష జ్వరాల పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదని, సకాలంలో చికిత్స తీసుకుంటే మంచిదని సూచిసున్నారు.

ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి పువ్వాడతో కలిసి పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు

ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటి నిజం ప్రతినిధి): బీఆర్ఎస్ ప్రముఖులపై దాడికి పాల్పడిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోతు మదన్ లాల్, మాజీ జేడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదిత రులు ఖమ్మం నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావులు మున్నేరు ముంపు బాధితులను పరామర్శిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు రాళ్లతో దాడికి దిగడంతో సంతోష్ రెడ్డి అనే బీఆర్ఎస్ నాయకుడు తీవ్రంగా గాయ పడడాన్ని సీపీ సునీల్ దత్ కు పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ ప్రముఖులు సీపీకి వినతిపత్రం సమర్పించారు.

హనుమకొండ జిల్లాలో డెంగ్యూ జ్వరంతో బాలిక మృతి

హన్మకొండ, సెప్టెంబర్ 3 : రాష్ట్రంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పారిశుధ్య పనులు లోపించి దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా హనుమకొండ జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన తాళ్ల శ్రీనిత్య(12) డెంగ్యూ జ్వరంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు బాలిక తల్లి సునీత తెలిపారు.

ఆమె కథనం మేరకు బాలిక తండ్రి రవి అనారోగ్యంతో ఏడాది క్రితం మృతి చెందగా వరంగల్‌లో నివాసం ఉంటున్నారు. అక్కడే ఓ ప్రైవేట్ పాఠశాలలో శ్రీనిత్య 5వ తరగతి చదువుతున్నది. వారం రోజులుగా జ్వరం వస్తుండగా, రెండు రోజుల క్రితం తీవ్రమవడంతో హనుమకొండలోని హాస్పిటల్‌లో చేర్పించగా డెంగ్యూ నిర్ధారణ జరిగింది. ఈ క్రమంలో చికిత్స అందిస్తుండగానే మంగళవారం మృతి చెందినట్లు బాలిక తల్లి తెలిపారు.

మాదాపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు ఐటి కంపెనీ షాక్

-ముందస్తు సమాచారం ఇవ్వకుండానే 1500 మంది ఉద్యోగులతొలగింపు

హైదరాబాద్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మాదాపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు ఓ ఐటి కంపెనీ షాక్ ఇచ్చింది. మైండ్ స్పేస్ లోనీ బ్రెయిన్ ఎంటర్ప్రైజెస్ పేరుతో కంపెనీ ఏర్పాటు చేశారు. కొన్ని నెలల నుండి జీతాలు ఇవ్వకుండా ఐటి ఉద్యోగులను వేధింపులకు గురి చేశారు. సింగపూర్, బెంగుళూరు, ముంబై పలు ప్రాంతాలలో బ్రాంచ్ లు ఏర్పాటు చేశారు. దాదాపు 2500 మంది ఉద్యోగుల బ్రెయిన్ ఎంటర్ ప్రైజెస్ ఐటి కంపెనీలో పనిచేస్తున్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండానే 1500 మంది ఉద్యోగులను సదరు ఐటి కంపెనీ తొలగించింది. ఉద్యోగులు రంగారెడ్డి జిల్లా లేబర్ జాయింట్ కమిషర్ కు పిర్యాదు చేశారు.


ఆహ్వానం
లాల్ నీల్
స్ఫూర్తి ప్రదాతలు
పుస్తక ఆవిష్కరణ
సభాధ్యక్షులు
భూపతి వెంకటేశ్వర్లు
తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు
పుస్తక ఆవిష్కర్తలు
బి.వి రాఘవులు గారు
సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో మెంబర్
కాకి మాధవ రావు గారు
మాజీ చీఫ్ సెక్రటరీ (ఉమ్మడి రాష్ట్రం)
చంద్రకుమార్ గారు
మాజీ హైకోర్టు జస్టిస్
పుస్తక పరిచయం
ఎస్. వినయ కుమార్
కార్యదర్శి ఎస్‌వికె
స్వాగతం
తంగిరాల చక్రవర్తి
రచయిత స్పందన
జి. రాములు
పుస్తక రచయిత
సమీక్షలు
ప్రొ. నందిమాస స్వామి గారు
డా. పసునూరి రవీంద్ర గారు
డి. జిలకర శ్రీనివాస్ గార

ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు, పువ్వాడ, గుంటకండ్లతో కలిసి ప్రెస్ మీట్

ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. మున్నేరు ముంపు బాధితులను పరామర్శించిన అనంతరం బీఆర్ఎస్ ప్రముఖులు మంగళవారం మధ్యాహ్నం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు హరీష్ రావు, అజయ్ కుమార్, జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు రవీందర్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే లు వివేకానంద, కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సంద్ర వెంకట వీరయ్య, బానోతు మదన్ లాల్, భూపాల్ రెడ్డి, కోటేశ్వరరావు, జేడ్పీ మాజీ ఛైర్మన్ కమల్ రాజ్, గ్రంథాల య సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్ తదితరు లున్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఉప్పల వెంకటరమణ, గుండ్లపల్లి శేషగిరిరావు పాల్గొన్నా రు.

కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి

-ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్

పాట్నా సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కుల గణన అంశంపై బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై మంగళవారం ముందస్తు దాడిని ప్రారంభించిన ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్, కులగణన విషయంలో విపక్షం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కుల గణన నిర్వహించేలా చూస్తుందన్నారు. సేకరించిన డేటాను రాజకీయాలకు కాకుండా నిరుపేదల సంక్షేమం కోసం ఉపయోగించేట్లయితే కుల గణనకు మద్దతిస్తామని ఆర్ఎస్ఎస్ చెప్పిన ఒక రోజు తర్వాత ఆయన ఈ వ్యాఖ్య చేశారు. "ఆంఎస్ఎస్ , బిజెపి కూర్చుని వినేలా చేస్తాం, కుల గణన చేయిస్తాం? కుల గణన చేయించకుండా చూసే అధికారం వీళ్లకేం ఉంది? దళితులు, వెనుకబడినవారు, గిరిజనులు, పేదలు ఐక్యతను ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైంది" అని లాలూ ప్రసాద్ హిందీలో పోస్ట్ పెట్టారు. దేశవ్యాప్త కుల గణన , రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో బీహార్ ప్రభుత్వం కోటా పెంపును చేర్చాలని కోరుతూ ఆర్ జెడి సెప్టెంబర్ 1, ఆదివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు బైఠాయింపు నిర్వహించింది. పాట్నాలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆర్ జెడి నాయకుడు తేజస్వి యాదవ్ మాట్లాడుతూ, కేంద్రంలో మరియు రాష్ట్రంలోని ఎన్ డిఏ ప్రభుత్వం సమాజంలోని అణగారిన వర్గాలకు రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా , కుల జనాభా గణనకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు.

వరద సహాయకచర్యల్లో వేగం పెంచి బాధితులకు తోడ్పాటునివ్వాలి: మంత్రి పొంగులేటి

ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): వరద సహాయక చర్యల్లో వేగం పెంచి, బాధితులకు తోడ్పాటు నివ్వాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి మంగళవారం ఖమ్మం రూరల్ మండలం వాల్యా తాండ, కన్న తాండ, తనకంపాడు గ్రామాల్లో పర్యటించి వరద బాధితులను అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మంత్రి ఇంటింటికి తిరిగి వరద నష్టాన్ని పరిశీలించారు. ఇండ్లు, వస్తువులు, షాపులు, పంట పొలాలు నష్టపోయిన ప్రతి ఒక్క బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఆకేరు వాగును పరిశీలించి, దెబ్బతిన్న బ్రిడ్జి పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కస్నతండాలో ఫర్టిలైజర్ షాపు సరుకుతో సహా వరదలో కొట్టుకు పోవడం జరిగిందని తెలుపగా, మంత్రి పరిశీలించారు. బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. రెవెన్యూ అధికారులు ఇంటింటికి వెళ్లి, క్షేత్ర స్థాయిలో నష్ట అంచనాలు చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనాలు చేపట్టాలన్నారు. త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, తెగిన విద్యుత్ వైర్ల మరమ్మత్తులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలన్నారు. దెబ్బతిన్న రహదారుల, కల్వర్టుల మరమ్మతులు చేపట్టి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ, ప్రజలకు ఆరోగ్య విషయాల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బాధితులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సరిత, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను వెంటనే ఆదుకోవాలి

ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయం లో అధ్యక్షులు కొప్పెర జానకీ రాములు మాట్లాడుతూ...100 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా ఖమ్మం జిల్లా వరద బీభత్సానికి జిల్లా మొత్తం అతలాకుతలం అయిన సందర్భంగా చెరువులు, కుంటలు, వాగులు తెగి, చెరువులలో చేప పిల్లలు, వలలు, తేప్పలు వరదకు కొట్టుకొని పోయి మత్యకారులు తీవ్రంగా నష్టపోయారు. ముదిరాజుల జీవనోపాధి అయిన మత్స్య పారిశ్రామిక రంగంపై తీవ్ర నష్టం వాటిల్లినది కావున ప్రభుత్వం వెంటనే మత్యకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రధానపు వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు డాక్టర్ శీలం పాపారావు, ఉపాధ్యక్షులు బొమ్మ కంటి సైదులు, గొడుగు నాగేశ్వరావు, కొమ్ము భాస్కర్, దంతాల కేశవులు, పడిశబోయిన రమేష్, కాలేశ్వర రాజు, లేల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బదళసభ్యులు,మిలీషియా సభ్యులకు మంజూరైన రివార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ

ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): కాలం చెల్లిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక, మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల వేధింపులు తట్టుకోలేక ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళసభ్యులతో పాటు మరో ఏడుగురు మిలీషియా, కమిటీ సభ్యులకు మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ చెక్కుల రూపంలో రివార్డ్ నగదును అందజేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి, వారు మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా కృషిచేయడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులు కేవలం తమ ఉనికి కోసమే అమాయకులైన ఆదివాసీ ప్రజలకు మాయమాటలు చెప్పి బలవంతంగా పార్టీలోకి చేర్చుకుని వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవితం గలపాలనుకునే మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమ బంధుమిత్రు ల ద్వారా గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని, పోలీసు అధికారుల వద్ద గానీ నేరుగా లొంగిపోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్, దుమ్ముగూడెం సీఐ అశోక్, ఎస్సై వెంకటప్పయ్య, తదితరులున్నారు.

అండర్ గ్రౌండ్ కేబుల్ కాపర్ వైర్ చోరీ.. బీఎస్ఎన్ఎల్ ఫిర్యాదుతో బయటపడ్డ బండారం

-14 మంది ముఠా సభ్యుల అరెస్టు

-వివరాలు వెల్లడించిన డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : సెల్‌ఫోన్ టవర్లకు అండర్ గ్రౌండ్ నుంచి వేసే విలువైన కాపర్ కేబుల్ వైర్లను దొంగిలించిన 14 మంది ముఠా సభ్యులను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి 10 లక్షల విలువ చేసే 120 కిలోల కాపర్ వైర్, ఒకఆటో, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సికింద్రాబాద్‌లోని నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన పలువురు హయత్‌నగర్‌లోని జంజారా కాలనీలో నివాసముంటూ అండర్ గ్రౌండ్ కేబుల్ వైర్ బిగించే కూలీలుగా పని చేస్తున్నారు.

వీరిలో వల్లపు వినోద్ (27), బండారి వీరన్న (30), వేముల శ్రీను (22), గుంజ రాములు (23), వేముల రాజేశ్ (19), గోగుల వినోద్ (35), వేముల ఏసు (35), వేముల నాగరాజు (26), వల్లపు వినయ్ (19), వేముల శ్రీను అలియాస్ శ్రీను (35), వేముల సైదులు (30), గుంజ కృష్ణ (42), బండి ప్రవీణ్ (21), ఒంటిపులి రాంబాబు (25) కలిసి నగరంలోని ఆయా ప్రాంతాల్లో పలు కంపెనీల ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకొని అండర్ గ్రౌండ్ కేబుల్ వైర్‌ను ఏర్పాటు చేస్తుంటారు.

రెండేండ్లుగా ఈ ముఠా సభ్యులు అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేబుల్ వైర్‌ను దొంగతనం చేస్తున్నారు. దీంతో వీరిపై బోయిన్‌పల్లి, కార్ఖానా, అబ్దుల్లాపూర్‌మెట్, కుషాయిగూడ పోలీసు స్టేషన్ల పరిధిలో కాపర్ వైర్లు దొంగిలించినట్లు కేసులు నమోదయ్యాయని డీసీపీ వెల్లడించారు.

బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ సమీపంలో ఉన్న నాలా వద్ద ఈ ముఠా సభ్యులు బీఎస్ఎన్ఎల్ సంస్థకు చెందిన అండర్ గ్రౌండ్ కేబుల్ కాపర్ వైర్‌ను చోరీ చేశారు. దీంతో ఈ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయి. సంస్థ ప్రధాన కార్యాలయానికి ప్రజల నుంచి ఫిర్యాదులొచ్చాయి. వెంటనే సంస్థ ప్రతినిధులు, సిబ్బంది ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించగా.. అండర్ గ్రౌండ్‌లో ఉన్న కేబుల్ కాపర్ వైర్లు చోరీకి గురైనట్లు గుర్తించారు. గతనెల 13న బీఎస్ఎన్ఎల్ ప్రతినిధులు బోయిన్‌పల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. స్థానికంగా ఉన్న సుమారు 200 సీసీ కెమెరాలను పరిశీలించి, ఒక ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. ఆ వాహనం నంబర్ ఆధారంగా ముఠా సభ్యులను గుర్తించారు.

పలు కంపెనీల ద్వారా అండర్ గ్రౌండ్ కేబుల్ వైర్లను బిగించే పనులకు కాంట్రాక్ట్‌ను ఈ ముఠా సభ్యులు ఒప్పంద కుదుర్చుకుంటారు. ఎక్కడైతే వీరు కాపర్ వైర్లను బిగించారో.. అక్కడే వైర్లు దొంగిలించారని పోలీసుల విచారణలో తేలింది. ఎవరికీ అనుమానం రాకుండా ఈ ముఠా సభ్యులు ఆయా కంపెనీలకు సంబంధించిన దుస్తులనే ధరించి.. కేబుల్ వైర్లను దొంగిలించి.. అక్కడి నుంచి వెళ్లిపోతారు. దొంగిలించిన కేబుల్ వైర్‌ను హయత్‌నగర్‌కు చెందిన కేతావత్ రమేశ్ నాయక్ (33), పెద్ద అంబర్‌పేట నివాసి సత్యనారాయణ (58)కు విక్రయించి, సొమ్ము చేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

ఈ ముఠా సభ్యుల్లో ప్రధాన నిందితుడు రమేశ్ సహా మరో ఇద్దరు నిందితులు వినోద్, మహేశ్ పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు. ఈ ముఠా సభ్యులు తాడ్‌బంద్ సమీపంలో అనుమానాస్పదంగా ప్యాసింజర్ ఆటో, ఒక ద్విచక్ర వాహనంపై తిరుగుతుండగా బోయిన్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. చేసిన నేరాన్ని అంగీకరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ పి.అశోక్ కుమార్, బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణ రెడ్డి, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ బి.సర్దార్ నాయక్, ఎస్ఐలు బి. తుల్జారాం, క్రైం సిబ్బంది అనిల్ కుమార్, రమేశ్, మురళి, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధన క్షేత్ర నిర్మాణ ట్రస్ట్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేతలు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్ కరపత్రాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేతల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ యొక్క స్వతంత్ర సమరయోధుల ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్ర నిర్మాణంలో భాగంగా కరపత్రములను ఆవిష్కరించిన సమావేశంలో భాగంగా బీసీవై పార్టీ నంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిశర వేగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్రస్థాయి పనులు జరుగుటకు భారతదేశ ప్రజలు నలుమూలల నుండి భాగస్వాములై స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చే దిశలో ముందుకు వెళ్లాలని కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అవినీతిని నిర్మూలించడానికి చేపట్టిన హైడ్రాను స్వాగతిస్తున్నామని తెలియజేశారు. త్వరలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో, ప్రజాస్వామ్య విలువలు తెలవకుండా, స్వాతంత్ర సమరయోధుల విలువలు తెలియకుండా మూర్ఖత్వంగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డ కొందరు నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు జైలు పాలవడం ఖాయమని సంబంధిత ఆధారపూరితమైన పత్రికా నివేదికలను దృష్టిలో ఉంచుకొని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్రస్థాయి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారు, తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు, ప్రముఖ కీలక కాంగ్రెస్ పార్టీ రాజకీయ నేతలు వైనంపల్లి హనుమంతరావు, మధుయాష్కి గౌడ్, మహేష్ గౌడ్, తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి గారు మరియు తెలంగాణ రాష్ట్ర వివిధ పార్టీల ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు వెన్నంటూ ఉండి క్షేత్రస్థాయి అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెడక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయి గౌడ్, మరియు వివిధ రాష్ట్రాల ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నేతలు, వివిధ సంఘాల నుండి ప్రముఖులు పాల్గొన్నారు.

బాలకృష్ణ వరద సాయం కోటి...

హైదరాబాద్, సెప్టెంబర్ 3 :ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా ఇరు రాష్ట్రాల ప్రజలు అల్లాడిపోయారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ముందుకు వస్తోంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు విరాళాలను ప్రకటించారు.

తాజాగా నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన వంతుగా భారీ విరాళాన్ని ప్రకటించారు. ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.50 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

ఇక ఇప్పటికే, రెండు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు జూ.ఎన్టీఆర్ రూ.50 లక్షల చొప్పున? సిద్దు జొన్నలగడ్డ రూ.15 లక్షల చొప్పున? మరో హీరో విష్వక్సేన్ రూ.5 లక్షల, కల్కి మూవీ టీం రూ.25 లక్షల చొప్పున విరాళం ప్రకటించారు.

మున్నేరు వరద బాధితుల కోసం నిత్యవసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించాలి: మంత్రి తుమ్మల

ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరద బాధితులకు కోసం నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించేందుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. వరద సహాయక చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్ని ఆదేశించారు. అదనపు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి బురదను తొలగించాలని సూచించారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతగా నిర్వహించాలని తెలిపారు. స్థానిక ప్రజలకు తాగునీరు, భోజనంతో పాటు ప్రత్యేకంగా పాలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డి.ఆర్.డి.ఏ, సన్యాసయ్య, రాయల నాగేశ్వరరావు, కమర్తపు మురళీ అధికారులు, తదితరులున్నారు.

విపత్తుపై వైసీపీ రాజకీయాలు చేస్తోంది

-ఆ మాత్రం జ్ఞానం లేకపోతే ఎలా..

-వైఎస్ జగన్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఫైర్

అమరావతి సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వైసీపీ అధినేత వైఎస్ జగన్, ఇతర నేతలపై కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు బాధ్యతగా ఉండాల్సిందిపోయి.. ఫేక్ ప్రచారం చేస్తూ వైసీపీ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. విపత్తు సమయాల్లో ఇలా వ్యవహరించడం కరెక్ట్ కాదని అన్నారు.సీఎం చంద్రబాబు ఇంటికి, బుడమేరు వాగుకు సంబంధం ఏంటని జగన్‌ను రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. ఆ మాత్రం జ్ఞానం లేకపోతే ఎలాగని విమర్శించారు. వివత్తుల సమయంలో ఎలా పనిచేయాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవుపలికారు. జగన్ ఇప్పటికైనా మారకపోతే ఆయన్ను ప్రజా జీవితం నుంచి కూడా బయటకు పంపుతారని పేర్కొన్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ నుంచి 25 బృందాలు, 5 హెలికాప్టర్లు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా నిత్యవసరాలు పంపిస్తున్నామని చెప్పారు. కేంద్రం కూడా సహకారం అందిస్తుందన్నారు. నేవీ హెలికాప్టర్లను కూడా పెంచుతామని పేర్కొన్నారు.

భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

భద్రాచలం, సెప్టెంబర్ 3 : ఎగువ నుంచి వస్తున్న వరదతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంవద్ద గోదావరినీటి ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్నది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు 39 అడుగులకు నీటిమట్టం చేరింది. అర్ధరాత్రి వరకు 43 అడుగుల మేర నీటిమట్టం చేరుకుంటుందని అధికారులు చెబుతుండగా.. అదే జరిగితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉంది. వరద ఉధృతి పెరుతుం డడంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలకు సూచనలు చేయడంతోపాటు కంట్రోల్ రూం సైతం ఏర్పాటు చేశా రు. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు.

సాహిత్యం సంగీతం
శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్
ఆహ్వానం
ప్రముఖ రచయిత
శ్రీ బండారుపల్లి రామచంద్రరావు గారు
రచించిన
ఆత్మీయ రూప, ఆనంద ప్రద
శ్రీ శ్రీనివాస శరణు మంజరి
మరియు
ఆష్టరూప, అభయ వరద
ఏడుకొండల శ్రీ వేంకటేశ్వర శరణుమంజరి
గ్రంథాల ఆవిష్కరణోత్సవం
తేది : 08-09-2024 ఆదివారం ఉ॥ 10-30 గం॥లకు
వేదిక : డా॥ కె.వి.రమణాచారి గారి క్యాంప్ కార్యాలయం,
హఫీజ్ మంజిల్, మహావీర్ హస్పటల్ ఎదురుగా, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్.
ముఖ్య అతిథి, ఆవిష్కర్త : డా॥ కె.వి.రమణాచారి గారు, ఐ.ఎ.ఎస్. (ఆ.)
తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు
సభాధ్యక్షులు : డా॥ పి. లలితవాణి గారు, ప్రముఖ విద్యావేత్త
విశిష్ట అతిథి : శ్రీ బైస దేవదాస్ గారు, "నేటి నిజం", పత్రిక సంపాదకులు
గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి గారు,
అధ్యక్షులు, జి.వి.ఆర్. ఆరాధన కల్చరల్ ఫౌండేషన్, హైదరాబాదు
రఘుశ్రీ
వ్యవస్థాపక కార్యదర్శి,
శ్రీ మానస ఆర్ట్స్ థియేటర్స్, హైదరాబాదు
చరవాణి : 9247108893

అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో ఇళ్ల స్థలాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కొత్త పాలసీ రూపకల్పన ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు మంగళవారం మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఇళ్ల స్థలాల సమస్య, తమ సొసైటీ విషయంపై చర్చించారు .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందని, అయితే ఏ విధంగా ఇవ్వాలన్న విషయంలో కసరత్తు చేయాల్సి ఉందని, అందుకు కొంత సమయం పడుతుందని అన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలిసిన ఆర్.బి.ఎస్.కె కాంట్రాక్టు ఉద్యోగులు..

-సమస్యలు పరిష్కరించాలని వినతి.....

కరీంనగర్, సెప్టెంబర్ 3 : (నేటినిజం ప్రతినిధి) కేంద్ర

మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని ఆర్ బి ఎస్ కే ఉద్యోగులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కే ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని, సమానపనికి సమాన వేతనము కల్పించాలని,. ఉద్యోగ భద్రత తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించి, మహిళ ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, . రిస్క్ అలవెన్స్ ఉండాలని ,కారుణ్య నియామకాలు కల్పించాలని కోరారు. అదే విధంగా ఏడు నెలల ఏరియ ఎర్స్ బకాయిలు చెల్లించాలి ,గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీ అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు బండి సంజయ్ కి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆర్.బి.ఎస్.కె ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ వి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ దుర్గాప్రసాద్, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు,మాజీ మంత్రి హరీష్ రావుతో కలసి సంతోష్ రెడ్డికి పరామర్శ

ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ గుండాల దాడిలో తీవ్రంగా గాయడిన సురారం సంతోష్ రెడ్డిని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలసి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులను పరామర్శించేందుకు హరీష్ రావు వెంట బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ రెడ్డి ఖమ్మం వచ్చారు. ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డ వద్ద వరద బాధితులను పరామర్శిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ గుండాలు రాళ్లతో దాడికి దిగడంతో సంతోష్ తీవ్రంగా గాయపడ్డారు. హరీష్ రావు ఆయన్ను వెంటనే మమత ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్ రెడ్డిని హరీష్ రావుతో కలసి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు వెంట ఎమ్మెల్సీలు రవీందర్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సంద్ర వెంకటవీరయ్య, బానోతు మదన్ లాల్ తదితర ప్రముఖులు ఉన్నారు. సంతోష్ రెడ్డికి మరింత మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ తరలించే ఏర్పాట్లు చేయాల్సిందిగా హరీష్ రావు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ రవిచంద్రల ను కోరారు.

మాజీ సీఎం జగన్, ప్రస్తుత సీఎం చంద్రబాబు బీజేపీకి ఊడిగం చేస్తున్నారు

అమరావతి సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాజీ సీఎం జగన్, ప్రస్తుత సీఎం చంద్రబాబు ఇద్దరూ కూడా బీజేపీకి ఊడిగం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఇంత బానిసలుగా ఎందుకు తయారయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముంబై నటి కాదంబరీ జత్వానీ వివాదంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. ఒక మహిళను అడ్డుకునేందుకు ఇంత నీచంగా మారాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్టింగ్ ఫీల్డ్‌లోకి వచ్చి ఎదగాలని భావించిన మహిళను మానసికంగా వేధించారని అన్నారు. తిరగబడిన ఆమె కేసు పెట్టేందుకు వెళ్తే అక్రమంగా నిర్బంధించి తొక్కి పడేశారని విమర్శించారు.ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చిన మహిళను ఇక్కడికి తీసుకొచ్చి అరెస్టు చేయడం దుర్మార్గమని షర్మిల విమర్శించారు. వైస్ జగన్‌కు తెలియకుండానే అప్పటి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇలా వ్యవహరిస్తారా? అని ప్రశ్నించారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న జగన్.. జత్వానీకి జరిగిన అన్యాయంపై ఎందుకు స్పందించలేదని జగన్‌పై మండిపడ్డారు.సజ్జన్ జిందాల్, జగన్ మధ్య సాన్నిహిత్యాన్ని గొప్పగా చెబుతున్నారని షర్మిల గుర్తు చేశారు. జిందాల్‌కు ఎందుకు ఇన్ని కోట్ల రూపాయల ఆస్తి కట్టబెట్టారో సమాధానం చెప్పాలని జగన్‌ను డిమాండ్ చేశారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక నేపథ్యంలో

ఎంపాక్స్ ముప్పు ఎదుర్కొనేందుకు లానెక్సెస్ రిలే + ఆన్ విర్కాన్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 :మధ్య, తూర్పు ఆఫ్రికాలోపెరుగుతున్న ఎంపాక్స్ ఇన్ఫెక్షన్ల దృష్ట్యా, ప్రపంచఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంతర్జాతీయ ఆరోగ్యఅత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లానెక్సెస్ అందిస్తున్నక్రిమిసంహారిణి రిలై+ఆన్ విర్కాన్ గతంలో"మంకీపాక్స్ వైరస్"గా పిలిచే ఎంపాక్స్ వైరస్‌పైప్రభావవంతంగా ఉంటుందని నిరూపించబడింది. వైరస్ పై ఈ ఉత్పాదన ప్రభావాన్ని నిర్ధారించేస్వతంత్ర పరీక్షల ద్వారా ఇది నిర్ధారించబడింది.

"ముఖ్యంగా ఇన్ఫెక్షన్ వ్యాప్తి రేటు పెరుగుతున్నసమయాల్లో, లక్షిత రోగక్రిమిని చంపడానికి నిరూపితప్రభావవంతమైన క్రిమిసంహారిణి ఎంపిక చాలాముఖ్యమైనది" అని లానెక్సెస్ మార్కెట్ సెగ్మెంట్మేనేజర్ అండ్ కేర్ హెడ్ రాయ్ వాన్ వెల్ అన్నారు.

ఆసుపత్రులు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, విమానాశ్రయాలు, ప్రజా రవాణా టెర్మినల్స్, క్లినిక్‌లు, షాపింగ్ మాల్స్, అనేక ఇతర బహిరంగ ప్రదేశాలలో గట్టి ఉపరితలాలను క్రిమి సంహారకం చేయడానికి రిలే +ఆన్ విర్కాన్ ఉపయోగించబడుతోంది.

వ్యాధికారకం పై రిలే + ఆన్ విర్కాన్ ప్రభావవంతంగాఉందని నిరూపించబడింది. ప్రమాద కర ప్రాంతాలలోనివారణకు మద్దతు ఇస్తుంది. ఇది గట్టి ఉపరితలాలపైవైరస్ పని చేయకుండా చేస్తుంది, దాని వ్యాప్తిని నిరోధించడానికి సహాయపడుతుంది.

వరదలకు చనిపోయిన వారి విషయంలోనూ రేవంత్ అబద్ధాలు.. మండిపడ్డ హరీశ్‌రావు

ఖమ్మం, సెప్టెంబర్ 3: రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు చనిపోయిన వారి విషయంలోనూ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. చనిపోయిన వారి విషయంలో సంఖ్య తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నవ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

సీఎం రేవంత్ రెడ్డి 16 మంది చనిపోయినట్టు చెప్పారు. కానీ మా వద్ద స్పష్టంగా వివరాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలకు, వరదలకు 30 మంది చనిపోయిన వారి వివరాలు ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 మంది, మహబూబాబాద్‌లో 3, సూర్యాపేటలో ఇద్దరు, , ములుగులో ఇద్దరు, ఆదిలాబాద్‌లో ఒక్కరు, నారాయణపేటలో ఇద్దరు, నాగర్‌కర్నూల్‌లో గుర్తు తెలియని డెడ్ బాడీ దొరికింది. వనపర్తిలో ఒకరు, పెద్దపల్లిలో ఇద్దరు, కామారెడ్డిలో ఒకరు, సిద్దిపేటలో ఇద్దరు, రంగారెడ్డిలో ఇద్దరు చనిపోయారు. ప్రభుత్వం ఏమో 16 మంది అని చెబుతున్నారు. మరణాల విషయంలోనూ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు.

భక్తరామదాసు, పాలమూరు ఎత్తిపోతల పంప్ హౌస్‌లు నీట మునిగాయి. దీనికి పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. 2 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో స్పందించి ఉంటే వేల ఎకరాల్లో పంట నష్టం జరిగి ఉండకపోయేది. నష్టపోయిన పంటకు ఎకరానికి రూ. 30 వేలు ఇవ్వాలని గతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు రూ. 30 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మీ తప్పిదం వల్ల సాగర్ కెనాల్ తెగిపోయింది. రైతులు బాధపడుతున్నారు. కన్నీళ్లు పెట్టుకున్నారని హరీశ్‌రావు తెలిపారు.

అన్ని మేమే చేస్తే సీఎం కుర్చీలో నువ్వు ఎందుకు రేవంత్ రెడ్డి. రైతు రుణమాఫీ కాలేదంటే హరీష్ రావు ఇంటింటికి పోయి కాగితాలు జమచేసి తెచ్చి ఇవ్వాలంటాడు. కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించకపోతే కేసీఆర్ వెళ్లి ఢిల్లీలో దీక్ష చేయాలంటాడు. వరదలు వచ్చినాయి సహాయం చేయండి అంటే బీఆర్ఎస్ వాళ్ళు చేయాలంటాడు. అన్ని మేమే చేస్తే సీఎం కుర్చీలో నువ్వు ఎందుకు రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు నిలదీశారు.

తెలుగు రాష్ట్రాల్లో వరదలు.. రూ.కోటి విరాళం ప్రకటించిన ఎన్టీఆర్

హైదరాబాద్ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెండు తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తిన విషయం తెలిసిందే. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ముఖ్యంగా ఏపీలోని విజయవాడ, తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలు పూర్తిగా నీట మునిగాయి. రంగంలోకి దిగిన అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బాధితులు ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ స్టార్ నటుడు జూ.ఎన్టీఆర్ మంచి మనసు చాటుకున్నారు.వరదలతో అతలాకుతలమైన రెండు తెలుగు రాష్ట్రాలకు ఆర్థిక సాయం ప్రకటించారు. వరద బాధితుల సహాయార్థం భారీ విరాళం ప్రకటించారు. తన వంతు సాయంగా ఒక్కో రాష్ట్రానికి రూ.50 లక్షలు చొప్పున మొత్తం రూ.కోటి విరాళంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం ఎక్స్ వేదికగా ప్రకటించారు.

ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని పలు గ్రామాలు విలీన జాబితాలో ఉన్నాయి.పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో.. బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ తారామతిపేట పంచాయతీలు విలీనంశంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం

నార్సింగి మున్సిపాలిటీలో.. మీర్జాగూడ గ్రామపంచాయ తీతుక్కుగూడ మున్సిపాలి టీలో.. హర్షగూడ గ్రామపంచాయతీ, మేడ్చల్ మున్సిపాలిటీలో.. పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాగ్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, సర్సపల్లి, తిమ్మాయిపల్లి,నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాము కుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు వీలి నం.పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రె ముల, కాచివానిసింగారం, చౌదరి గూడ విలీనంఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్సల్లిగూడ విలీనంగుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..మునిరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు , తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం.

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో..

ప్రయాణికుల సౌకర్యార్థం జెపాడ్ హోటల్ ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : విమాన ప్రయాణికులకు అధునిక వసతి అందించడమే లక్ష్యంగా జెపాడ్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని జీఎంఆర్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త పాడ్ హోటల్‌ను ప్రారంభించింది. పాడ్ హోటల్ సిటీకి సమీపంలో ఉంది. కార్ పార్క్ స్థాయిలో చెక్ ఇన్ సౌకర్యం కలదు. ప్రయాణికులకు ఉత్తమ ప్రయాణ అనుభవాన్ని అందించాలన్న రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ పాడ్ హోటల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. జెపాడ్ ముఖ్య ముఖ్యాంశాలు- సౌలభ్యం, సౌకర్యం: ఇది ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి, పని చేయడానికి, 'ఓవ ంతిఎవ'ని ఆస్వాదించడానికి ప్రైవేట్ స్థలాన్ని అందిస్తుంది. ఇది ప్రయాణంలో ఉత్తమ అనుభవాన్ని ఇస్తుంది. - ధర : అధిక నాణ్యత గల వసతి సరసమైన ధరలో లభిస్తుంది. ఇది బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, ట్రావెలర్స్ కు అందుబాటులో ఉంటుంది. ఇది సంప్రదాయ విమానాశ్రయ లాంజ్‌లు, హోటళ్లతో పోల్చితే తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. - మెరుగైన సౌకర్యాలు : ప్రతి పాడ్‌లో సురక్షితమైన స్టోరేజ్, ఎంటర్టైన్మెంట్ ఆప్షన్స్, ప్రైవసీ ఉన్నాయి. సౌకర్యవంతమైన బసగా చెప్పవచ్చు. - భద్రత, పరిశుభ్రత: అందరికి సురక్షితమైన, స్వచ్ఛమైన వాతావరణానికి హామీ ఇస్తుంది. హ్యాయిగా ఉండవచ్చు. భద్రతతో పాటు అధిక పరిశుభ్రతకు హామీ ఇస్తుంది. - సమర్థవంతమైన ఉపయోగం: జెపాడ్ కాంపాక్ట్ డిజైన్ విమానాశ్రయ స్థలం సరైన వినియోగాన్ని అనుమతిస్తుంది. ప్రయాణీకులకు సౌకర్యవంతంగా వసతి కల్పించడానికి ఆచరణాత్మక పరిష్కారాన్ని అందిస్తుంది.

బుకింగ్‌లు అక్కడికక్కడే లేదా జెపాడ్ వెబ్‌సైట్ (https://thejpod.com) ద్వారా లేదా +91 906-342-7737కి కాల్ చేయడం ద్వారా చేయవచ్చు. పాడ్ డైనమిక్ టారిఫ్‌లతో వివిధ ప్యాకేజీ లను అందిస్తుంది.

ఇది ప్రయాణికుల అందరికి అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా జెపాడ్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు జాగృత్ ఠక్కర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ తో భాగస్వామిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. డిజైన్, కార్యాచరణలో జెపాడ్ ప్రపంచ ప్రమాణాలు భారతదేశంలోని ఇతర విమానాశ్రయాలలో సమర్థవంతమైన వసతి పరిష్కారాలను అందించడానికి మాకు స్థానం కల్పిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా జెపాడ్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ హిరేన్ గాంధీ విమానాశ్రయ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఇది రూపొందించబడిందని తెలిపారు. మొదటగా 2017లో భారతదేశంలోని మొట్టమొదటి పాడ్ హోటల్ అయిన అర్బన్‌పాడ్‌ని ప్రారంభించామని చెప్పారు.

ఇది పునఃరూపకల్పన చేయబడిందన్నారు. మళ్ళీ ప్రారంభించబడిందన్నారు. రైల్వే ప్రయాణికులకు సేవలందించేందుకు 2021లో ముంబై సెంట్రల్ స్టేషన్‌లో రెండు లాంచ్‌లు భారతదేశంలో పాడ్-శైలి వసతి గృహాల ఆమోదయోగ్యతను అంచనా వేయడానికి మాకు అనుమతి ఇచ్చాయన్నారు.

కాలక్రమేణా మా ఆఫర్‌లను విజయవంతంగా విస్తరిం చామని చెప్పారు. రైల్వే, విమానాశ్రయ ప్రయాణికులకు వినూత్నమైన బస అవసరాలు తీరుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జీహెచ్ఐఏఎల్ సీఈవో ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ విమాన ప్రయాణానికి ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుండడంతో వారు సౌకర్యాలను ఎక్కువగా కోరుకుంటున్నారని తెలిపారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆర్థిక చేయూత సమావేశం

కరీంనగర్, సెప్టెంబర్ 3 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణ పరిధిలోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో మంగళవారం ఆర్థిక చేయూత సమావేశం నిర్వహించారు. దీనికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిజిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయడం చాలా గొప్పనైన గుణమని, సమాజంలో సముచిత స్థానం లభిస్తుందని కావున ప్రతి ఒక్కరు సేవ చేయాలనే భావం పెంపొందించుకొని భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు.

ప్రతి ఒక్కరు నేటి పోటీ ప్రపంచంలో సేవా భావాలను తెలుసుకోవడమే కాకుండా వాటిని అమలు పరిచి అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవాలని సూచించారు. సహాయం కోరిన వారికి సహాయం అందించిన వలన కలిగే అనుభూతి చాలా విశిష్టమైనదని చెప్పారు. నేడు సమాజంలో చాలా మంది వివిధ రకాల సహాయం కోసం నిరీక్షిస్తున్నారని వారందరికి ప్రతి



ఒక్కరు ఆపన్న హస్తం అందించినట్లైతే వారికి తాత్కాలిక ఉపశమనమే కాకుండా పెద్ద దిక్కుగా ఉంటుందని చెప్పారు.

పత్రికా రంగంలో విశిష్ట సేవలనందిస్తు క్రీడారంగ వార్తలలో తనదైన ముద్ర వేసుకుని నిస్వార్థంగా సేవలందిస్తున్న మహేందర్ దురదృష్టావశాత్తు తీవ్ర విష జ్వరంతో అస్వస్థకు గురై హైద్రాబాద్లోని యశోదా ఆసుపత్రిలో చికిత్సపొందడం చాలా విచారకరమని చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉండడానికై, పటిష్టమైన ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికై మానవతా దృక్పదంతో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరుపున రూ? 50 వేల నగదును ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందని చెప్పారు. ఈ సహాయాన్ని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధుల వారికి అందజేయడం జరిగిందని తెలుపుతూ త్వరగతిన వారు యోగక్షేమాలతో సుఖసంతోషాలతో పునర్వైభవాన్ని పొందాలని ఆకాంక్షించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యా రంగంలోనే కాకుండా సేవా విభాగాల్లో సైతం అగ్రగామిగా ఉండడం చాలా అభినందనీయమని చెప్పారు. వారికి ఆర్థిక సహాయం అందించడం పట్ల జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపారు.

సుమారు 2.5 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను నిలిపివేత

-ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం

కీలక నిర్ణయం తీసుకున్నది. ఆస్తుల వివరాలు వెల్లడించని సుమారు 2.5 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను నిలిపివేసింది. ఆన్‌లైన్‌లో ప్రాపర్టీ డిటేల్స్ ఇవ్వాలని ఇటీవల యూపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే దాని ప్రకారమే కొందరు ఉద్యోగులు తమ ఆస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. కానీ వివరాలు వెల్లడించని 2,44,565 మంది ఉద్యోగులు ఆగస్టు నెల జీతాలను నిలిపివేశారు. అన్ని శాఖలు ఇచ్చిన రిపోర్టుల ఆధారంగా, ఆగస్టు నెల జీతాన్ని హోల్డ్‌లో పెట్టినట్లు ప్రభుత్వం చెప్ఇపంది.ప్రాపర్టీ డిటేల్స్ వెల్లడించేందుకు మానవ్ సంపద పోర్టల్‌ను యూపీ సర్కారు స్టార్ట్ చేసింది. ఆ పోర్టల్‌లో ఆగస్టు 31వ తేదీ వరకు ఉద్యోగులు తమ ఆస్తుల వివరాలను తెలుపాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 71 శాతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ సమాచారాన్ని పొందుపరిచారు. ఐఏఎస్, ఐపీఎస్, పీపీఎస్, పీసీఎస్ ఆఫీసర్ల తరహాలో.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా తమ ప్రాపర్టీ వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది.టీచర్లు, కార్పొరేషన్ ఉద్యోగులు, అటానమస్ సంస్థల ఉద్యోగులను మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయించారు.

తిరుమలలో భారీగా తగ్గిన భక్తుల రద్దీ.. 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం

తిరుమల సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారీ వర్షాల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా తగ్గింది. నిన్న, మొన్నటి వరకు సర్వదర్శనానికి కనీసం 18 గంటల సమయం పట్టగా.. ఇప్పుడు 6 గంటల్లోనే శ్రీవారి దర్శనం పూర్తవుతుంది. ఉచిత సర్వదర్శనం కోసం 5 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. ఇక టైమ్ స్లాట్ (ఎస్ఎస్‌డీ) దర్శనానికి 3 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉండగా.. శ్రీవారి దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది. రూ. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది.సోమవారం నాడు తిరుమల శ్రీవారిని 63,936 మంది భక్తులు దర్శించుకున్నారు. 18,697 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం 4.55 కోట్లుగా ఉంది.అక్టోబర్ 4 నుంచి జరిగే బ్రహ్మోత్సవాల్లో అతి ముఖ్యమైన గరుడ సేవ 8వ తేదీన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9 గంటల నుంచి అక్టోబర్ 9వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్రవాహనాలను అనుమతించమని టీటీడీ తెలిపింది. ఈ విషయాన్ని గమనించి భక్తులు సహకరించాలని కోరింది.

జగన్ వ్యాఖ్యలపై మెగా బ్రదర్ నాగబాబు ఆగ్రహం

అమరావతి సెప్టెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారీ వరదలకు విజయవాడ మునిగిపోవడానికి మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ కారణమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన కామెంట్లపై జనసేన నాయకుడు, మెగా బ్రదర్ నాగబాబు మండిపడ్డారు. సీఎం చంద్రబాబు సర్కార్ ఘోర తప్పిదం వల్లనే విజయవాడ విలవిల్లాడుతోందన్న జగన్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలే కాదు విపత్తు సమయంలో వీలైనంత సాయం కూడా చేస్తే బాగుంటుందని హితవు పలికారు. 2021లో అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిన ఘటనలో వైసీపీ ప్రభుత్వ తప్పిదాలను వివరించారు.మూడేళ్ల క్రితం అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిన ఘటనలో 44 మంది మృత్యువాత పడ్డారని.. 15 మంది ఆచూకీ గల్లంతయ్యిందని నాగబాబు గుర్తుచేశారు. ఈ ఘటనలో ఐదు ఊర్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని.. వందలాది పశువులు చనిపోయాయని తెలిపారు. ఎటు చూసినా కూలిన ఇళ్లు.. ఇంకా గూడారాల మధ్యనే అనేక మంది నివాసం ఉండటం ఇప్పటికీ కనిపిస్తుందన్నారు. చెయ్యేరులో పెద్ద ఎత్తున ఇసుక తవ్వుతారని.. అందుకోసం నదిలో లారీలు దిగుతాయని.. డ్యాం గేట్లు ఎత్తితే అవి వరదలో చిక్కుకుపోతాయి కాబట్టి, వాటిని పైకి తరలించే వరకూ డ్యాం గేట్లు ఎత్తనివ్వకుండా ఆపాడం వల్లే ఈ ఘటన జరిగిందని ప్రధాన ఆరోపణ ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్వహణ లోపం వల్లే అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిందని నాగబాబు అన్నారు. ఈ ఘటన దేశంలోనే ఒక కేస్ స్టడీ అని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్‌షెకావత్ పార్లమెంటులో అన్నారని తెలిప